


నవతెలంగాణ 1
వరంగల్
బుధవారం ఫిబ్రవరి 26, 2025

'మహా' జాతరకు పటిష్ట భద్రత

208మంది సిబ్బంది : డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-కాళేశ్వరం

కాళేశ్వరం దేవస్థానంలో జరగబోయే మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టమని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలోని గోదావరి తీరం పుష్కరఘాట్, ఆలయంలో పనులు పరిశీలించారు. అనంతరం కాళేశ్వరం రాజరాజేశ్వర గెస్ట్ హౌస్‌లో పోలీస్ సిబ్బందితో సమవేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. మహా శివరాత్రి ఉత్సవాలతో అంగరంగ వైభవంగా జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు ఉభయ రాష్ట్రాల నుంచి సుమారు 2.50 లక్షలపై చిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని జాతర సమయంలో కాళేశ్వరంలో 208మంది పోలిస్ సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టామన్నారు. వీరిలో ఒక ఏసిపి, ఇద్దరు డీఎస్పీలు, 6గురు సీఐలు, 13మంది ఎస్సైలు ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తులపై నిఘా ఉంచేందుకు గాను అంతర్‌రాష్ట్ర వంతెనపై ఒక చెక్‌పోస్టు, ముక్తివనం వద్ద మరో చెకోపోస్ట్ అలాగే మెత్తం తొమ్మిది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి దొంగతనాలు జరగకుండా పోలీసులు నిరంతరం నిఘా లో ఉంటారని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా జాతరకు వచ్చే భక్తుల కదలికలను గమనిస్తామన్నారు. ఆయనవెంట మహదేవపూర్ సీఐ రాంచందర్‌రావు, ఎస్ఐ తమాషా రెడ్డి, తదితర పోలీసులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
2
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com



రైతుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మిర్చి క్వింటాకు రూ.25వేలతో కొనుగోలు చేయాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మద్దతు ధర ఇవ్వకుండా రైతుల పొట్టలు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిర్చి పంట ధరలు పడిపోయి ఆందోళన చెందుతున్న రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి తదితరులు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించి రైతులతో మాట్లాడి ధరల వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బోగస్ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో క్వింటా మిర్చికి రూ.15వేలు తక్కువ కాకుండా కొనుగోలు చేస్తానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించి మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. రైతన్నలకు కనీస మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక రోడ్డున పడి ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి కొండా సురేఖ స్థానికంగా ఉన్నప్పటికీ రైతులు పడుతున్న ఇబ్బందులు, గుమస్తాలు, హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకన్న, వాసుదేవరెడ్డి, చింతం సదానందం, దిడ్డి కుమారస్వామి స్థానిక నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి రాజాపోషాలు, పస్తం యాదగిరి, పత్రి సుభాష్, కొత్తపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే ప్రజా గొంతుక ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

- అవినీతి అవకాశవాదులను ఓడించండి
- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నవతెలంగాణ-నర్సంపేట



ప్రజా సమస్యలపై, సమాజం పురోగతిపై సమగ్ర అవగాహన కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. మంగళవారం ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో రమేష్ మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేండ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి పోరాడినాడన్నారు. కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పీఆర్సీ, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశాడన్నారు. తన పదవీ కాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాడని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం 7.5 శాతం పీఆర్సీ ఇస్తామని చెప్పగా 30 శాతం సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించాడన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు కేటాయించారని తెలిపారు. ఆరేళ్ల పదవీ కాలంలో రూ.9 కోట్లు విద్యారంగానికి కేటాయించేందుకు చేసిన ఘనత అలుగుబెల్లికే దక్కిందన్నారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి రూ.20 వేలు వరకు మంజూరు కై ప్రభుత్వాన్ని ఒప్పించారని గుర్తు చేశారు. రాబోయే మే నెలలో ఉపాధ్యాయ పదోన్నతులు ఉంటాయని, పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పని చేస్తున్నామన్నారు.. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యా శాఖా మంత్రిని తక్షణమే నియమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి విద్యా శాఖామంత్రిని తక్షణమే కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల మహాసభ నిర్వహించారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరై మాట్లాడారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. విద్య రంగానికి విద్య శాఖ మంత్రిని కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికీ రాష్ట్రానికి విద్యా శాఖామంత్రిని కేటాయించకపోగా విద్యా శాఖ మంత్రిగా వ్యవహరిస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలపైన మాట్లాడకపోవడం చాలా విడ్డూరంగాఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆందోళనలు నిర్వహిస్తామని ఈసందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

- **ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల నూతన కమిటీని ఎన్నిక**

వర్ధన్నపేట ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఇస్లావత్ కళ్యాణ్, నాంపల్లి శివకుమార్, మండల సహాయ కార్యదర్శిగా కార్తీక్, ఉపాధ్యక్షుడిగా రాపోలు రామ్‌చరణ్ తేజ్, మండలం కమిటీ సభ్యులుగా భూక్య ఉమేష్‌చంద్ర, భూక్య వంశీ, హరీష్, నితిన్, సాయి, నవీన్‌లతో మొత్తం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు, వంశీ, సాయికుమార్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈనెల 27న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాన్ని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆర్ఐ కార్తీక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



లే ఔట్‌కు అనుమతులు మంజూరు

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఅవుట్ కమిటీ మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వరంగల్ జిల్లా జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఒకటి, నర్సంపేట మునిసిపల్ పరిధిలో రెండు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిని కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేశామని వరంగల్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీటీసీపీ జ్యోతి, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, సిటీ ప్లానర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారం

- టీచర్ ఎమ్మెల్సీ బరిలో తీవ్ర పోటీ
- ఉమ్మడి వరంగల్‌లోనే అత్యధిక ఓటర్లు..
- టీచర్లకు నజరానాలు..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గంలో మంగళవారం సాయంత్రానికి ప్రచారం ముగిసింది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులున్నారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ కావడం, మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు ప్రచారం ముగియడంతో టీచర్లకు నజరానాలు షురూ అయ్యాయి. ఈఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తుత ఎమ్మెల్సీ, యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, టీపీయూఎస్ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి, ఎస్‌టీయూ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, టీపీఆర్‌టీయూ అభ్యర్థిగా గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిల మధ్యే ప్రధాన పోటీ వుండనుందన్న ప్రచారం జరుగుతుంది. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొత్తంగా 24 వేల 905 మంది ఓటర్లున్నారు. ఇందులో 14 వేల 940 మంది పురుషులు, 9,965 మంది మహిళా ఓటర్లున్నారు. ఈనియోజకవర్గంలో అత్యధికంగా ఓటర్లు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వుండడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 వేల 797 మంది ఓటర్లున్నారు. రెండోస్థానంలో ఉమ్మడి నల్గొండ, మూడోస్థానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన అభ్యర్థులే ఎక్కువ మంది పోటీలో వుండడం గమనార్హం.

- **ఇది నాలుగో ఎన్నిక**

శాసనమండలి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఇప్పుడు జరుగనున్న ఎన్నికలు నాలుగో ఎన్నికలు. 2007లో జరిగిన తొలి ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన చుక్కా రామయ్య విజయం సాధించారు. 2013లో జరిగిన ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థిగా పోటీ చేసిన పూల రవీందర్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లో యూటీఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. ఈతాజా ఎన్నికలు నాలుగోసారి కావడం, 19 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.

- **ప్రశ్నించే గొంతుకగా యూటీఎఫ్ అభ్యర్థి**

ప్రస్తుత ఎమ్మెల్సీ, యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి మండలిలో ప్రశ్నించే గొంతుకగా నిలిచారు. నర్సిరెడ్డికి టీఎస్‌యూటీఎఫ్‌తోపాటు టీపీటీఎఫ్, టీజేజేఎల్ఎ, టీపీఎల్ఎ, టీఎస్ఎంఎస్టీఎఫ్, ఎస్సీ ఎస్‌టీటీఎఫ్ సంఘాలు మద్దతు ప్రకటించాయి. మండలిలో, బయట ప్రతి ఆందోళనలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తనదైన శైలిలో పాలకవర్గాన్ని ప్రశ్నించడం ఉపాధ్యాయులు, అధ్యాపక వర్గాల్లో ప్రత్యేక



గుర్తింపును తెచ్చింది. ఆగుర్తింపే మరోమారు తనను గెలిపిస్తుందన్న ధీమాతో నర్సిరెడ్డి వున్నారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో వామపక్షాలు, ప్రజాసంఘాల పునాదులు బలంగా వుండడం 'అలుగుబెల్లి'కి కలిసొచ్చే అవకాశం.

- **పీఆర్‌టీయూకు సవాల్..**

ఈఎన్నికల్లో పీఆర్‌టీయూ నేపథ్యం వున్న నేతలు నలుగురు బరిలో వుండడం ఆసంఘానికి తలనొప్పిగా మారింది. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, బిజెపి అభ్యర్థిగా రంగంలో వున్న పులి సరోత్తంరెడ్డి గతంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన వారే. అంతేకాకుండా ఎస్‌టీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వారు కావడం గమనార్హం. ఇదిలావుంటే టీపీఆర్‌టీయూ నుండి పోటీ చేస్తున్న గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి సైతం పీఆర్‌టీయూ నేపథ్యం కలిగిన అభ్యర్థి కావడంతో పీఆర్‌టీయూ ఓట్లు భారీగా చీలనున్నాయని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ సాగుతుంది.

- **బిజెపికి ప్రతిష్టాత్మకం..**

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. శాసనమండలికి సంబంధించి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో గత ఎన్నికల నుండి బిజెపి నేరుగా తన పార్టీ అభ్యర్థులను రంగంలోకి దించడం పరిపాటిగా మారింది. ఈఎన్నికల్లో ఏరాజకీయ పార్టీ నేరుగా అభ్యర్థులను రంగంలోకి దించలేదు. కేవలం బిజెపి తప్పా. ఈసారి బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన పులి సరోత్తంరెడ్డి గెలుపు కోసం కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటెల రాజేందర్, డాక్టర్ లక్ష్మణ్‌లు ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేసినట్లు బిజెపి నేతలు ప్రచారం చేయడం గమనార్హం.

జిల్లా	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	మొత్తం
హన్మకొండ	15	2,884	2,214	5,098
వరంగల్	13	1,381	844	2,225
జనగామ	12	556	365	921
మహ-బాద్	16	1,083	535	1,618
ములుగు	9	394	218	612
భూపాలపల్లి	7	211	112	323
మొత్తం	72	6,509	4,288	10,797

- **మౌనముద్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్**

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ మద్దతును ఎవరికీ ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నేత గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్‌గాని, బీఆర్ఎస్ నేత సుందర్‌రాజ్ యాదవ్‌కు బీఆర్ఎస్ గాని నేటికీ మద్దతు ప్రకటించకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. పోలింగ్‌కు ఒకరోజు ముందు మద్దతు ప్రకటిస్తాయేమోనన్న చర్చ సైతం జరుగుతుంది.

- **టీచర్లకు నజరానాలు**

ఒక రాజకీయ పార్టీ టీచర్లకు గత వారం రోజులుగా డిన్నర్లు, గెట్ టుగెదర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఉపాధ్యాయవర్గాల్లో ప్రచారం జరుగుతుంది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీ, పలువురు అభ్యర్థులు సైతం టీచర్లకు ఓటుకు రూ.2 వేల నుండి రూ.5 వేల వరకు ముట్టచెప్పడానికి సిద్ధపడ్డట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఫంక్షన్ హాళ్లలో గెట్ టుగెదర్‌లు నిర్వహించి మందు, మనీ పంపకాలు చేపట్టారన్న ప్రచారం హాట్ చర్చకు దారితీసింది.

- **ఉమ్మడి వరంగల్‌లోనే అత్యధిక ఓటర్లు**

టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో మూడు ఉమ్మడి జిల్లాలుండగా, ఇందులో ఉమ్మడి వరంగల్‌లోనే అత్యధిక ఓటర్లున్నారు. ఉమ్మడి వరంగల్‌లో మొత్తం 72 పోలింగ్ కేంద్రాలుండగా, మొత్తంగా 10 వేల 797 మంది ఓటర్లున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక ఓటర్లు హన్మకొండ జిల్లాలో 5,098 మంది వుండగా, రెండోస్థానంలో వరంగల్ జిల్లాలో 2,225 మంది, మూడోస్థానంలో మహబూబాబాద్ జిల్లాలో 1,618 మంది ఓటర్లున్నారు. భూపాలపల్లి జిల్లాలో అత్యల్పంగా 323 మంది ఓటర్లు మాత్రమే వున్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సరఫరా



- ఆశాభావం వ్యక్తం చేసిన కలెక్టర్
- క్షేత్ర స్థాయిలో చివరి ఇంటి వరకు నీటి సరఫరా పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34వ డివిజన్ శివనగర్‌లో మంగళవారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగు తున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకొగా నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు .స్టాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణంగా చివరి పాయింట్(టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరాలో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్టాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యంలో నీటి సరఫరాను పునరుద్ధరణ చేయడం జరిగిందని, ప్రస్తుత నీటి సరఫరా తీరుపై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యంలో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయిలు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరుపై వాకబు చేయడం పట్ల ఏఈని ప్రశంసించారు. ఈసందర్భంగా స్టాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కావస్తున్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతంలో వేసవి కాలంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకు ముందు దేశాయిపేటలో బల్దియాచే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగు తున్న తీరుతో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్‌కు ఎంత రా వాటర్ చేరుతుంది..? నీటి శుద్ధీకరణకు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అధికారుల స్పందన తీరు బాగుంది



స్టాం డ్రైన్ నిర్మించే క్రమం లో నీటి పైపులు దెబ్బతిని సరఫరా లో అంతరాయం కలిగినపుడు నీటి సమస్య లేకుండా అధికారులు వెంటనే స్పందించి నీటి ట్యాంకర్ లను పంపించి త్రాగు నీటి కి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఏదైనా అనివార్య కారణాల వల్ల నీటి సరఫరా లో ఆటంకాలు ఏర్పడితే అధికారులు వెంటనే మాకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించారు.

-రాజమణి, స్థానికురాలు

నీటి సరఫరా తీరుపై నమ్మకం కలిగింది



కలెక్టర్, కమిషనర్‌లు నీటి సరఫరాపై తీసుకున్న చర్యల వల్ల తమకు నమ్మకం పెరిగింది. అపుడున్న పైప్‌లైన్ సమస్య వల్ల నీటి సరఫరాలో అవాంతరాలు కలిగినా ఆలోటు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరా చేశారు. టేలెండ్ పాయింట్ (నల్లా వద్ద) కూడా ఇపుడు పుష్కలంగా నీటి సరఫరా జరుగుతుంది. గతంలో కంటే ఇప్పుడు మెరుగైన నీరు సరఫరా చేస్తున్నారు.

-సక్కుబాయి, స్థానికురాలు శివనగర్

మహాశివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు..





- **వందల ఏళ్ల చరిత్ర ఉన్న దేవాలయాన్ని పట్టించుకునే నాథుడే లేడు..!**

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ నిర్వహకులు, పూజారులు ఆలయాన్ని ముస్తాబు చేశారు. పూర్వకాలం నుండి ఎంతో విశిష్టత కలిగిన దేవాలయంగా గుండ్లపహాడ్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం భక్తులకు కొంగుబంగారంగా, కోరిన కోరికలను తీర్చే దైవంగా, మండలంలోని ప్రజలు నమ్ముకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. అయినప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో దేవాలయం ఉండడం బాధాకరమని, దేవాలయాన్ని పట్టించుకునే నాథుడే లేడని భక్తులు అంటున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని, చుట్టుపక్కల మండలాల భక్తులు వేల సంఖ్యలో హాజరై శివనామ స్మరణతో నవరాత్రి ఉత్సవాలను భజనలు, కీర్తనలు, పాటలతో ఎంతో వైభవంగా నిర్వ హిస్తారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీరాజరాజేశ్వర దేవా లయాన్ని ప్రభుత్వం పట్టించుకొని అభివృద్ధి చేయాలని పూజారి బెలిగిని రాజకోటయ్య, గ్రామ, మండల ప్రజలు, భక్తులు కోరుకుంటున్నారు. మండల కేంద్రంలోని శ్రీరాజ రాజేశ్వర ఆలయాన్ని మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి ఆలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సుదగాని ప్రమోద్, ఇతర కమిటీ సభ్యులు ఆలయాన్ని ముస్తాబు చేసి నవరాత్రి ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉంటాను

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ నేను ముందు వరుసలో వుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పారాఒలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత దీప్తి జీవంజీ దీప్తి ని ప్రముఖులు కల్లెడ మోహన్ రావు ప్రశంసిస్తూ మంగళవారం కార్యక్రమం నిర్వహించే సమయంలో నేను గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార దృష్ట్యా పార్టీ ఆదేశానుసారం గత కొన్ని రోజులుగా బాల్కొండ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో దీప్తి జీవంజీ సన్మాన కార్యక్రమానికి రాలేకపోయామని మంగళవారం ఎమ్మెల్యే తన సందేశం ద్వారా తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉన్నానని, దీప్తి జీవంజీ సన్మాన కార్యక్రమం మరో రోజు నిర్వహించునట్లు తెలియజేసిన క్రమంలో కొందరు నాయకులు దీన్ని రాజకీయంగా వాడుకొని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక పేదింటి బిడ్డ అథ్లెటిక్‌లో దేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవాంజీ తొలుత విషయం తెలుసుకున్న వెంటనే ఎంతో సంతోషించి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశానన్నారు.

జీపీలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి

- కలెక్టర్ సత్యశారదాదేవికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



జీపీ లకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుగులోతు యాకుబ్ నాయక్ మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవికి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీలలో నిధులు లేమి, పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి 2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదన్నారు. గ్రామ పంచాయతీల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శులపై పడిందని విచారం వ్యక్తం చేశారు. గత సంవత్సరకాలం నుండి ట్రాక్టర్ నిర్వహణకి డీజిల్, ట్రాక్టర్ రిపేర్, తాగునీటి పైపుల లీకేజిల మరమ్మత్తులు, గేట్ వాల్, హ్యాండ్ పంపు, మోటర్‌ల నిర్వహణ, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారిందన్నారు. ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు, చెల్లింపులు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయించుటకు చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్యారాణి, జిల్లా పంచాయతీ అధికారి కల్పనలకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, అసోసియేట్ అధ్యక్షులు పోలు రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న శివరాత్రి, 27న శివరాత్రి మరుసటిరోజు, 28న అమవాస్య కారణంగా మార్కెట్ బంద్ చేస్తున్నట్లు చెప్పారు. కావున రైతులు గమనించి మార్కెట్‌కు సరుకులు తీసుకురావద్దని, మార్చి 1న శనివారం మార్కెట్ యార్డు ప్రారంభమవుతుందన్నారు.

త్రినగరిలో ట్రాఫిక్ ఆంక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ట్రైసిటీలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాదిగా తరలివస్తారు. కానీ ఆలయం దగ్గర పరిసరాల్లో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవు. భక్తులు సాధ్యమైనంత త్వర గా ఆలయా నికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ట్రాఫిక్ రాకపో కలను క్రమ బద్ధీకరణ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ములుగు క్రాస్‌రోడ్ నుండి వేయిస్తంభాలగుడి వైపువచ్చే భక్తుల వాహనాలను అలంకార్‌జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారన్నారు. హన్మకొండచౌరస్తా నుంచి వచ్చేభక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారని. కావున భక్తులు గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. అలాగే ములుగు క్రాస్‌రోడ్డు నుండి వేయిస్తంభాలగుడి వైపువచ్చే సాధారణ వాహనాలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్‌సెంటర్, కాపువాడ, బాలంజనేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలన్నారు. అలంకార్ సెంటర్ నుండి బాలాంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్‌కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదని, ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవన్నారు. బాలాంజనేయ దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. అలాగే హన్మకొండ చౌరస్తా నుండి వేయిస్తంభాలగుడి వైపు ప్రయాణించే సాధారణ వాహనదారులు, అమృత జంక్షన్ నుండి యాదవనగర్ మీదుగా వెళ్లవలెను.

అంతే కాకుండా వేయిస్తంభాల ఆలయ పరిసర ప్రాంతాలలోని మెయిన్ రోడ్డులో వాహనాలను పార్కింగ్ చేయరాదు. ఈ ఆంక్షలు 26 ఉదయం 3 గంటల నుండి 27 మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర ఆల్టర్నేటివ్ రోడ్లలో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.

చట్టసభల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నల్గొండ-ఖమ్మం-వరంగ ల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అ భ్యర్థిగా బరిలో ఉన్న బీసీ అభ్య ర్థులకు మొదటి, రెండవ ప్రా ధాన్యత ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి బీసీ మే ధావుల ఫోరం స్టేట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికల్లో పోటీలో ఉన్న బీసీ బిడ్డలకు బీసీ లంతా అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలంతా కలిసి ఉంటేనే బీసీరాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ చందమల్లయ్య, పెండ్యాల సంపత్,కుమార్, శీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బేబి సైనిక్ స్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శివాని విద్యాసంస్థల్లో ఒకటైన బేబీ సైనిక్ హై స్కూల్లో పాఠశాల వార్షికోత్సవాన్ని కేయూ క్రాస్ గోపాల్పూర్ రోడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రతిభనుచాటారు. సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణల్లో ముస్తాబై ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా విద్యార్థులచే పలునృత్య, నాటక ప్రదర్శనలు జరిగాయి. అంతకు ముందే నిర్వహించిన క్విజ్,ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ తాళ్లపెల్లి స్వామి మాట్లాడుతూ శివాని విద్యాసం స్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రేపటి పౌరులను తయారుచేస్తు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సల్మ తబస్సుమ్, పాఠశాల డైరెక్టర్లు జి.రవీందర్, జి.సురేందర్‌రెడ్డి, చంద్రమోహన్, రాజు, రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీలు, నీటి నిలువ ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశీలించిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-దామెర



మండలంలోని దామెర, లాదెళ్ల గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీలను జెడ్ పి సీఈఓ విద్యాలత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున నర్సరీలోని మొక్కలకు ప్రతిరోజు నీటిని అందించాలని తెలిపారు. అనంతరం దామెర, లాదెళ్ల, సింగరాజుపల్లి గ్రామాల్లో గల మంచినీటిని సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాం కులను పరిశీలించారు. సీఈఓ విద్యాలత మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకులను పరిశుభ్రంగాఉంచాలని పైపులైన్ల లీకేజీలు జరగకుండా చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గజ్జల విమల, ఏపీవో శారద, ఎంపీఓ రంగాచారి, పంచాయతీ కార్యదర్శి మనోహర్, కారోబార్ బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం అడుగడుగున తనిఖీలతో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ముడుక్యూలైన్ పద్ధతి ద్వారా దర్శనం చేసుకోవచ్చు. మహాశివరాత్రి సందర్భంగా జాగారణ చేసే భక్తులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉచితంగా పండ్ల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు

- తాయిలాలను తిరస్కరించాలి
- ఉపాధ్యాయ, అధ్యాపకులకు టీఎస్‌యూటీఎఫ్ పిలుపు

నవతెలంగాణ-సుబేదారి

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు సిహెచ్.రవీందర్‌రాజు, ప్రధానకార్యదర్శి పెండెంరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు రూ.2వేలు ఫోన్‌పే చేసి పూలు అనిమెసేజ్‌పంపారన్నారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసుచేశారు. మరొక ప్రముఖ సంఘం (పీఆర్టీయూ) అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.1000లు, ఖమ్మంలో రూ2వేలు, మహబూబాబాద్ జిల్లాలో రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. అధికారపార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థిపక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ.2వేల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము. పోటీలో ఉన్న అ భ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడంపట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవడాన్ని తీవ్రంగా టిఎస్‌యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలో మంగవారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన స మావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఒత్తిడి లేకుండ వార్షిక పరీక్షలకు రోజుకు 8గంటలు చదివి కళాశాలకు మంచిర్యాంకులు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులతో ఉన్నతమైన స్థానంలో ఉండాలని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదం డ్రులు, గురువుల మాటలను ఆచరించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయవద్దు : ఆర్డీఓ

నవతెలంగాణ-శాయంపేట



పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు సమయం తక్కువ ఉన్నందున సమయాన్ని వధా చేయకుండ భాగ చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని పరకాల ఆర్డీఓ నారాయణ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం ఉత్తీర్ణత. వ్యక్తిత్వ వికాసంపై మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు, మండల కేంద్రంలోని ప్రభుత్వబాలురు బాలికల పాఠశాలలో 10వ తరగతి చదవుతున్న విద్యార్థులకు మండలస్థాయి అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించగ ముఖ్యఅతిధిగ పరకాల ఆర్డీఓ నారాయణ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఒక ప్రణాళిక తయారు చేసుకొని ప్రణాళిక ప్రకారం చదివి రాష్ట్ర జిల్లా మండలస్థాయి ర్యాంకులు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ ప్రిన్సిపాల్ రజని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు,పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్‌నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవికాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తుపదార్థాలను సేవించకూడదన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు.

ఈ సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాసరావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతుంది

- శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం తెలంగాణ జన సమితి తరపున బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి పూర్తికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవా రం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోపాల్ రెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా టీచర్స్ ఉద్యమం లో క్రియాశీలకంగా పని చేస్తున్నాడు అనేక టీచర్ల సమస్యలను చాలా బలంగా లేవనెత్తి ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చాడు. అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిచి రాగలిగితే ఉపాధ్యాయ వర్గానికి ప్రజలకు న్యాయం చేకూర్చగలడన్నారు. సామాజిక సమస్యల మీద గట్టిగా నిలబడి ప్రజల తరపున గొంతు వినిపించారని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొనుటకు విద్యా పరిరక్షణ యాత్ర, టీజేఎస్ పార్టీతో కలిసి కృష్ణా జలాల, గోదావరి జలాల పరిరక్షణ యాత్ర చేపట్టారన్నారు. గత అనుభవం మన ముందు ఉంది కాబట్టి ఈ నేపథ్యంలో మనకోసం గట్టిగా నిలబడి పనిచేసే ఉపాధ్యాయ నా యకుడిని ఎన్నుకుందాం అటు వంటి అభ్యర్థిని మన ప్రతినిధిగా నేడు కౌన్సిల్‌కు పంపడానికి కూడా గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆచార్య అధ్యాపక, ఉపాధ్యాయులను కోరుతున్నాను అని విజ్ఞప్తి చేశారు. గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్, గునాబయిన నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

- సీడబ్ల్యూసీ సభ్యులు కే.దామోదర్

నవతెలంగాణ-ఐనవోలు



విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్యతోపాటు జీవన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సీడబ్ల్యూసీ సభ్యులు, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. మండలంలోని పున్నేల్ ఏకశిల ఈ-టెక్నో స్కూల్‌లో మంగళవారం ద్యార్థులకు ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సహవిద్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ పాఠశాల విద్యార్థులకు సూచించిన స్వీయఅవగాహన, సహానుభూతి, ఇతరుల తో మాట్లాడే విధానం, సృజనాత్మకత ఆలోచన, సమయస్ఫూర్తి వంటి జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలన్నారు. తాము ఎన్నుకున్న లక్ష్యంవైపు చేరుకుంటున్న క్రమంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ, వక్రమార్గాలవైపు వెళ్లకుండా ఉండాలన్నారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ హనుమ కొండ అధ్యక్షులు రిటైర్డ్ డిఎస్పి దా మెర నర్సయ్య మాట్లాడుతూ విద్యతోపాటు విన యాన్ని కలిగిఉండాల ని, ఇంట్లో ఉన్న వయోవృద్ధు లతో ప్రేమగా గౌరవంగా మాట్లాడాలని వారి అనుభ వాల నుండి ఎన్నో విషయాలను నేర్చుకోవాలని సూ చించారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాలయుగంధర్ మాట్లాడుతూ సమ యం విలువైనది దాన్ని సెల్‌ఫోన్ లో వధా చేయ కుం డా ఇంట్లోని నానమ్మ, తాతయ్యలతో గడపాలని సూచించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతో విద్యార్థులు విద్యలో పోటీతత్వాన్నీ అలవరచుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అసాంఘికమైన అలవాట్లకు మొగ్గుచూపుతున్నారని, అనాలోచితంగా అలాంటివాటివైపు పోకుండా ఉన్నతమైన ఆలోచనలు చేయాలని అన్నారు. కార్యమానికి ముందుగా విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వెంకటేశ్వర్లు పాటలుపాడారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.బాబా అధ్యక్షత వహించాగా వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు, పట్టభద్రులకు బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర బైరి రవి కష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ ఫాతిమానగర్‌లో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రవికష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అగ్రవర్ణాలు బీసీల హక్కులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బీసీల గురించి పోరాడుతున్నాను అని చెబుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్‌పార్టీ పోటీలో లేనందున పోటీలో ఉన్న బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. బీసీ అభ్యర్థు లను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీ ఉపాధ్యాయులు, పట్టభద్రుల పైన ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాడి మల్లయ్యయాదవ్, అరగంటి నాగరాజుగౌడ్, బచ్చు ఆనందం, పద్మజదేవి, తమ్మల శోభారాణి, మాడిశెట్టి అరుంధతి,బోనగాని యాదగిరిగౌడ్, భీమగాని యాదగిరి, జనగాం శ్రీనివాస్, కాసగానిఅశోక్, కురిమిళ్ల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మేర్గు శంకర్, హేమ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

నవతెలంగాణ-నక్కలగుట్ట



రాజకీయ పార్టీలపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం రోజు రోజుకూ పెరిగిపోతున్నదని, ఇది సమాజానికి ప్రమాదకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్పొరేట్ శక్తులు బలపడుతూ రాజకీయాలను శాసిస్తున్నారని, అమెరికాలో ఎలాన్‌మస్క్, ఇండియాలో ఆదానీ ఒక్కటవుతున్నారని అన్నారు. నేడు రాజకీయ శక్తులను డామినేట్ చేసేలా కార్పొరేట్ శక్తులు ఎదిగారని, కార్పొరేట్ శక్తులు ప్రజలకు సేవచేయరని, వారికి లాభం ఒక్కటే లక్ష్యం అని అన్నారు.కమ్యూనిస్టు దేశాలను బలహీన పరిచ్చినట్లుగా,దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తమ మాట వినని వారిపై రాజ్యాంగ సంస్థలచేత దాడిచేయించి దారికి తెచ్చుకుంటున్నారన్నారు. కమ్యూనిస్టుల పునరేకీకరణకు కృషి చేస్తామని, రాష్ట్రంలో జరిగిన కులగణనను స్వాగతిస్తున్నామని, దాని వలన రాజకీయాల్లో గుత్తాధిపత్యం పోతుందని, కులగణన వలన రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని, ఈ సందర్భంగారాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఐకి రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని ఎన్నికల పొత్తులో భాగంగా మాట ఇచ్చిందని,దానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, మద్దెల ఎల్లేష్, మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్,వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, మాలోతు శంకర్, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డీఆర్ఓ వైవీ.గణేష్, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో గంజాయి, ఇతర మత్తు ప దార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధితశాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదా ర్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధశాఖల అధికారులతో చ ర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో, డీసీపీలు మాట్లాడుతూ గంజాయి, ఇత ర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని టీజీఆర్ఈఐఎస్ వేలేరులో ఎంఈవో ఎం.చంద్రమౌళి ఆధ్వర్యంలో టిజిఆర్ఈఐఎస్ ప్రిన్సిపాల్ ఆర్.అజయ్ కుమార్ ఆతిథ్యంతో 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్, మోటివేషనల్ తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఏఎంఓ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.రాజన్నలు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ కష్టపడి చదివి అత్యున్నత మార్కులతో ర్యాంకులతో జిల్లాకు, మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణితం కే.శ్రీధర్, ఇంగ్లీష్ సామ్యూల్ అనిల్‌కుమార్, బయోలాజికల్ సైన్స్ పి.స్వజని, హిందీ రఫీకా బేగం, ఫిజికల్ సైన్స్ సీను విద్యానంద్, తెలుగు కే.ఓదేలు, సోషల్ స్టడీస్ బి.హైమాలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి

నవతెలంగాణ-పరకాల



గత నెల 6న శాతవాహన ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నుండి జారిపడిన తీవ్రగాయాలపాలైన బీఫాం విద్యార్థి కోగిల అరవింద్ మృతి చెందారు.గత రెండు రోజుల క్రితం ఆసు పత్రి నుంచి డిశ్చార్జి అయిన అరవింద్ మంగళవారం మరోసారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు పరకాల సివిల్ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అరవింద్ అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వరంగల్ రైల్వే పోలీసులు వెల్లడించారు.

ఇజ్జత్ ఉంటే శ్రీహరి రాజీనామా చేసిరా...

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-ధర్మసాగర్



నీతివంతమైన మాటలు మాట్లాడే కడియం శ్రీహరి ఏమైనా ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి రా? దమ్ముంటే ప్రజాక్షేత్రంలో చూసుకుందామని బీఆర్ ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ సవాల్‌విసిరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి వేలేరు, ధర్మసాగర్ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు బిఆర్ఎస్‌లోకి కేటీఆర్ సమక్షంలో మంగళవారం చేరారు. నియోజకవర్గం నుండి 500 మంది వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులను ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శకునం చెప్పే బల్లి కుడితిలో పడిన చందంగా కడియం శ్రీహరి తెల్లారిలేస్తే నీతివంతమైన మాటలు మాట్లాడుతాడని ఎద్దేవ చేశారు. ఆయనొక్కడే మేధావి అని ప్రపంచంలో ఈయనకు ఒక్కనికే తెలివి ఉందని, ఇంకెవరికి లేదు అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతాడని తీవ్ర విమర్శలు చేశారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీఆర్ఎస్ బీఫాంతో గెలిచిన మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బరిలోకి రావాలని ఎవరి దమ్ము ఎంతనో తెలుసుకుందామని తేల్చి చెప్పారు.

పార్టీలో చేరిన వారు ధర్మసాగర్ మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ బండారు రవీందర్, మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సీక రవి, మాజీ మండలాధ్యక్షులు మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రావు, బైరపాక బాలస్వామి, శ్రావణ్ రెడ్డి బైరపాక నవీన్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు దాదాపు 100 మంది ఉన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

నవతెలంగాణ-ధర్మసాగర్

భారతదేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జ్ఞానోత్సవ్ పేరుతో ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసాగర్ జూనియర్ కళాశాల సంతోష జ్ఞాన శాల అని ఆది అమ్మవోడిలా ఆదరించి విద్యార్థుల వికాసం కోసం అన్నింటినీ సమకూర్చే అక్షయపాత్ర అన్నారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ ఆటలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వీడ్కోలు పొందుతున్న ద్వితీయ సంవత్సర విద్యార్థులు తమ అనుభూతులను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అజం బాబూరావు మంజుల రాములు ప్రభాకర్ గోపాలకష్ణ రాజేందర్ వెంకట్ యాకూబ్ లావణ్య గణేష్ సదానందం చంద్రమౌళి శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పున్నేల్‌లో తండ్రిని చంపిన తనయుడు

నవతెలంగాణ-ఐనవోలు

కుటుంబంలోచోటుచేసుకున్న అంతర్గత కలహాలతో కోపోద్రిక్తుడైన కుమారుడు తండ్రిపై కత్తితో దాడిచేసి హతమార్చిన సంఘటన ఐనవోలు మండలంలోని పున్నేలులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పున్నేలు గ్రామానికి చెందిన మామునూరు భాస్కర్ (52) అనేవ్యక్తి ఆటోనడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసగా మారిన భాస్కర్ భార్య కుమారులను దూషిస్తూ, దాడికి పాల్పడేవాడని ఈక్రమంలో సోమవారం కుటుంబంలో కలహాలు మరోసారి రేగాయి. దీంతో కోపోద్రిక్తుడైన చిన్న కుమారుడు అరుణ్ ఇంట్లోని కత్తిని తీసుకుని తండ్రి భాస్కర్‌పై చాతిలో పొడిచాడు. దీంతో భాస్కర్ తీవ్రరక్త స్రావంతో అపస్మారక స్థితికి చేరుకోగా కుటుంబ సభ్యులు, స్థానికులు 108కు సమాచారం అందించి ఆటోలో ఇంటి నుండి గ్రామ చివరకు తీసుకురాగా అక్కడి నుండి 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించడంతో అప్పటికే పరిస్థితి విషమించి మృతిచెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు.

మృతుడి పెద్ద కు మారుడు అన్వేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ ఆర్థిక సాధికారత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళా ఆర్థిక సాధికారాత ద్వారానే దేశా భివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ మహిళా సాధికారత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందనకభంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కుటుంబానికి తద్వారా దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పొదుపు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేటీ నుండి రామప్పకు ప్రత్యేక బస్సులు

- టీజీ ఆర్టీసీ-2 డిపో మేనేజర్ జ్యోత్స్న



నవతెలంగాణ - ములుగు

శివరాత్రి పండుగ సందర్భంగా భక్తుల కోసం రామప్పకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తున్నామని టీజీ ఆర్టీసీ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న మంగళవారం తెలిపారు. హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సును అలాగే ములుగు నుండి రామప్పకు మధ్యాహ్నం 14.30గంటల నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సులను నడుపడానికి సిద్ధంగా ఉన్నట్టు డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు.




కాళేశ్వరం... సందర్శకులమయం

- ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు
- నేడు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం









నవతెలంగణ-కాళేశ్వరం

మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కాళేశ్వరం ఆలయం సందర్శకులమయంగా మారింది. సోమవారం నుంచే కాళేశ్వరానికి సందర్శకులు పోటెత్తారు. మంగళ వారం ఉదయం 10.గంటలకు మంగళ వాయిద్యాలతో దీపారాదన, గణపతి పూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కష్టమూర్తి శర్మ, నగేష్ శర్మకతోపాటు 11 మంది అర్చకులకు మహాశివరాత్రి దీక్ష వస్త్రాలు ఆలయ ఈవో మహేష్ అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సందర్శకులు ఉదయం నుండే గోదావరి స్నానాలు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంకు చేరుకుని కాళేశ్వరముక్తేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. రాత్రి 8 గంటలకు ఊరేగింపు, ఎదురుకోలు చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై కాళేశ్వరముక్తేశ్వరస్వామిని వీధుల్లో ఊరేగింపు చేశారు. నేడు సాయంత్రం 4. గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరగనుండగా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరై స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో మహేష్, మాజీఎంపీటీసీ మమత నాగరాజు దంపతులు, మాజీ ధర్మకర్త అశోక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాపు, మండల నాయకులు మాడుగుల పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎరువుల కొరత రాకుండా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాంసాయి ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్ల దగ్గర, 650 టన్నులు మార్కెఫెడ్ వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. టాస్క్‌ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి మాలోత్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు



నవతెలంగాణ-కాళేశ్వరం

పట్టభద్రులు కాంగ్రెస్‌కి ఓటు వేసి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు కోరారు. బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఉందని, అందుకే బీఆర్ఎస్ అభ్యర్థిని పెట్టలేదన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఇద్దరి స్నేహం ఎలా ఉండేదో నిరుద్యోగులు, పట్టభద్రులు గమనించాలని కోరారు. నిరుద్యోగుల సమస్య తీరాలన్నా. నూతన ఉద్యోగాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 50,000వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి జాయినింగ్ లెటర్స్ కూడా ఇచ్చిందని తెలిపారు. మరికొన్ని రోజుల్లోనే నూతన ఉద్యోగలకు భారీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు చెప్పారు. పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలిని కోరారు.27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేసి గెలిపించాలని, అలాగే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పట్టభద్రులను వారు కోరారు.

బాధితుడికి వర్థక సంఘం చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల అగ్నిప్రమా దానికి గురైన బోళ్ల అశోక్‌ను పస్రా వర్తక సంఘం ఆదు కుంది. మంగళవారం వర్తక సంఘం అధ్యక్షుడు బూర న రేందర్ ఆధ్వర్యంలో పలువురు నుండి విరాళాల రూపంలో సేకరించిన రూ.96300 అశోక్‌కు అందించారు. నరేం దర్ మాట్లాడుతూ,, అశోక్‌కు జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చలేమని, వర్తక సంఘం తరపున ఆదుకో వాలని సంకల్పంతో ముందుకొచ్చి ఆదుకున్నామని అన్నారు. ఇందుకు సహకరిం చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కిరాణా సంఘం నుంచి శ్రీనాథ్ కరుణాకర్ రెడ్డి, అడుచర్ల రాజమల్లు, రాజేందర్‌రెడ్డి, లిప్సర్తి నరసిం హ చారి, మునీర్ భాష, నాగరాజు, సురేష్, బచ్చు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మండల వ్యవసాయ అధికారిని శ్రీజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో ఎరువులు, పురు గుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన మం దులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. రైతులకు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయిం చాలని డీలర్లకు సూచిం చారు. ఎరువులను ఎమ్మార్పీకే అమ్మాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. రైతులు పురుగుమందు తీసుకుంటేనే డీలర్లు యూరియా ను విక్రయిస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులకు రసీదు లేకుండా విక్రయాలు చేపట్టవద్దన్నారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు రసీదులు ఇవ్వాలని సూచించారు. అవసరమైన ఎరువులను నిల్వ ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికా రులు పృథ్వి, శిరీష, అనుష, ఫెస్టిసైడ్స్ డీలర్లు పాల్గొన్నారు.



నేడు రామప్పలో... శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంలో నేటి నుండి జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల వరకు ఘనంగా జరుగనున్నాయి. ఇందుకు జిల్లా యంత్రాంగం సందర్శకులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు పూజలు నిర్వహిస్తారు. తిరుగు ప్రయాణంలో రామప్ప సరస్సు లో బోటు షికారు చేసి తిరుగు ప్రయాణం చేస్తుంటారు. ఇలా సంవత్సరానికి ఒకసారి జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరు గుతాయని ఈవో శ్రీనివాస్ తెలిపారు. నేడు శివపార్వతుల కళ్యాణం జరగ నుంది. 27న గురువారం రుద్రాభిషేకం గణపతి పూజలు నిర్వహిస్తారు. 28న శుక్రవారం రామలింగేశ్వర స్వామికి మొక్కులు చెల్లిస్తారు. నేడు జరిగే శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ సంపత్‌రావు, అన్ని శాఖల అధికారులు పరిశీలించారు. అలాగే జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.

నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి


- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ విద్యుత్తుశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్‌పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వేసవిలో ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక అంశాలలో లోపాలు ఉంటే సరిచేయాలని తెలిపారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అటవీ భూముల కొరకు 28న విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11కేవీ ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్తుశాఖ ఎస్‌ఈ మల్చూర్‌నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గుమ్మడి శ్రీదేవి'కి ఘన సత్కారం



నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి జిల్లాలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసిన సంద ర్భంగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మహిళ అధ్యక్షురాలు, చిట్యాల మార్కెట్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవిసత్యనారాయణను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునితరావు ఆధ్వర్యంలో జరిగిన నారి న్యాయ సమ్మేళన్ సమావేశంలో ఆమెను ఏబీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, ఏఐఎంసీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి కమలాక్షి హాజరై సత్కరించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో చట్టసభలకు అవకా శం కల్పించేలా తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షురాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై బీఆర్ఎస్ ఆరా...



నవతెలంగాణ-గోవిందరావు పేట

మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఫోరిక గోవింద నాయక్ ఆరా తీశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డితో గోవిందనాయక్ సమావేశమై మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలు ఏ దశలో ఉన్నాయి ? వేగంగా జరుగుతున్నాయా ? ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా ? అని పూర్తిస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిపరంగా తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని గోవింద నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్, చల్వాయి మాజీ సర్పంచ్ దేవుడు సమ్మయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్, అక్కినపల్లి రమేష్ సీనియర్ సీనియర్ నాయకులు భూ రెడ్డి మధు, బొల్లం ప్రసాద్, దర్శనాల సంజీవ, కొంపెల్లి కృష్ణారెడ్డి, బొడిగ రఘు, టి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

దాత రాజశేఖర్, ఎంఈఓ పాశం సంజీవరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్రామానికి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు దాత రాజశేఖర్, ఎంఈఓ పాశం సంజీవరెడ్డి సూచించారు. మంగళవారం కొర్లకుంట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 33మంది విద్యార్థులకు రాజశేఖర్ సొంత ఖర్చులతో సుమారు రూ.10వేల విలువైన విద్యా సామాగ్రిని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష అధ్యక్షత వహించగా సమన్వయకర్తగా కుసుమ కృష్ణమోహన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులకు ఆటపాటల ద్వారా గుణాత్మక విద్య అందించాలని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత విద్యావంతులుగా మారాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ బాపు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర



నవతెలంగాణ- ములుగు

ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మంగళవారం తెలిపారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాం త వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొన సాగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628మంది ఉన్నారని వివరించారు. 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్ల సంఖ్యకనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, ఏపీఓ, ఇద్దరు ఓపీఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26న సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కో సం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చే శామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రా లకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్లగొండ లోని రిసెప్షన్ సెంటర్‌కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- 200 మంది పోలీసులు,
- 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



నవతెలంగాణ -ములుగు

ఈ నెల 27వ తేదీన జరుగనున్న నల్లగొండ- ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 9 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్ర వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మంగళవారం తెలిపారు. 200 మంది పోలీ సు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలిస్తామన్నారు. 6 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 4 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 2 స్పె షల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సీసీ కెమె రాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. 144సెక్షన్ అమలులో ఉన్నదని పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని ఆయన అన్నారు.

న్యాయపోరాటం కొనసాగిస్తాం : బిల్ట్ కార్మిక సంఘాలు



నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకు కార్మికుల పక్షాన నిలబడి న్యాయపోరాటం కొనసాగిస్తామని బిల్ట్ కార్మిక సంఘాల నాయకులు గుర్రం విజయేంద్ర ప్రసాద్, రెండేళ్ల మోహన్ రెడ్డి మల్లేష్, పల్లెబోయిన స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ ఆవరణలో బిల్ట్ కార్మికులతో కార్మిక సంఘాల నాయకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కర్మాగారం మూతపడడానికి ప్రధాన కారకుడు కాంట్రాక్టర్ గరికపాటి మోహన్ రావు అని ఆరోపించారు. కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే పల్పు నాసిరకంగా తయారవ్వడానికి క్వాలిటీ లేని కర్రను సప్లై చేసి బిల్టు మూతపడేందుకు కారకుడయ్యాడని మండిపడ్డారు. జిఏసి నాయకులు కుర్బాన్ అలీ, రామచందర్, రవి, మూర్తి కార్మికులను మోసం చేశారని అన్నారు. యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన వేతనాలు ఇవ్వకుండా గ్రాడ్యుటీలు చెల్లించకుండా పది సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయంగా వేలాది కార్మికులను వీధి పాలు చేసిన యాజమాన్యం వారికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడం ఎంతవరకు మంజసమని ప్రశ్నించారు. యాజమాన్యం నుంచి కార్మికులకు అందాల్సిన ఫలాలు అందే వరకు అలుపెరగని పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిల్ట్ కార్మిక సంఘాల నాయకులు, సుమారు 200మంది కార్మికులు పాల్గొన్నారు.



పంభాపూర్‌లో వాలీబాల్ క్రీడలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని పంబాపూర్‌లో మహాశివరాత్రి సందర్భంగా జై కొమరం భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్తి రామస్వామి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ నాలి కన్నయ్య, మాజీ సర్పంచులు ఎల్లబోయిన జానకి రాంబాబు, పోలెబోయిన కృష్ణ, యూత్ నాయకులు పోలెబోయిన కుమార్ హాజరై క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందంర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలన్నారు. విజేతలకు బహుమతులు అందించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల యువకులు, విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు జరిగే శివపార్వతుల కళ్యాణం రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి స్పోర్ట్స్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు కర్నేబెల్లి గణేష్, పంబాపూర్ మాజీ ఉపసర్పంచ్ అర్రెం క్రిష్ణ, ఎంపైర్‌లు కొమరం రవికుమార్, ఆలం నాగేష్, ప్రసాద్, పోలెబోయిన సర్వేశ్, యూత్ నాయకులు పోలెబోయిన కుమారస్వామి, నాగేశ్వరరావు, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

లక్ష్మయ్య, కేవశరావుకు ఘన సత్కారం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించిన హెచ్ఎం ఆగబోయిన లక్ష్మయ్యను, ఎంఈఓ రేగ కేశవరావును మంగళవారం ఎంపీపీఎస్ ఇందిరానగర్ ప్రధానోపాధ్యాయులు సోలం కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య సేవలను కొనియాడారు. కొన్ని సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. అనంతరం నూతనంగా ఉద్యోగం సాధించిన రసపుత్ రాజ్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొరిక శంకర్, రేణుక, వనిత, పద్మజ, కవిత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ పౌరులుగా ఎదగాలి : మేనక

నవతెలంగాణ-మంగపేట

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని మంగపేట జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఇన్‌చార్జి ఎంఈఓ పొదెం మేనక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మేనక అధ్యక్షతన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, రాజకీయ ప్రముఖులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించి ఉపాధ్యాయుల మన్ననలను పొందారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేనక మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల ద్వారానే భవిష్యత్తును పొందగలరని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రైతుల జాబితా అందించాలి

ములుగు ఆర్డీవో వెంకటేష్

నవతెలంగాణ-వెంకటాపురం

మొక్కజొన్న సాగు రైతుల జాబితాను అధికారులకు అందించాలని మొక్కజొన్న డీలర్లకు ములుగు ఆర్డీవో వెంకటేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో బాండ్ మొక్కజొన్న ఆర్గనైజర్స్, వ్యవసాయశాఖ అధికరులతో సమవేశం నిర్వహిం చి ఆయన మాట్లాడారు. మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్స్ దగ్గర ఉన్న రైతుల జాబితాను అదికారులకు అందజేయలని, జబితా ఆదారంగా గ్రామల వారీగా ఏఈవోలు సందర్శించి రైతులను వ్యక్తిగతంగా కలిసి వివరాలు తీసుకుంటారని అన్నారు. కంపెనీ, ఆర్గనైజర్ ద్వారా నష్టపోయిన రైతులుంటే నష్టం అంచాన వేసి వారికి నష్టపరిహారం చెల్లించాలని కంపనీ ఆర్గనైజర్లను ఆదేశించారు. లిఖిత పూర్వక ఒప్పందాలు లేకుండా కంపినీలు సాగు చేయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కంపనీ ఆర్గనైజర్ల వల్ల ఇబ్బందులు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ లక్ష్మిరాజయ్య, డీఏఓ సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్రతో కలిసి తహసిల్దార్ పి శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు.ఎరువుల దుకాణాల్లో యూరియా నిలువ ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలతో ఎరువుల దుకాణాలను తనిఖీచేశారు. ప్రైవేటు దుకాణాల్లో యూరియా నిలువలేదని, ఆగ్రోస్, గ్రోమోర్, సొసైటీలలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పట్ల రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రైవేటు షాపుల్లో యూరియా నిల్వ ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దబాయితండా జీపీ కార్యదర్శి సస్పెండ్

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీ చెందిన పంచాయతీ కార్యదర్శి కొత్తూరు సోమేశ్వరు ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. పెదబాయి తండా గ్రామపంచాయతీ సంబంధించిన 15 ఫైనాన్స్ ఈజీఎస్ నిధులు ఖాళీ చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయడంతో పాటు గ్రామ పంచాయతీకి సంబంధించిన నల్లా బిల్లు ఇంటి పన్ను వసూలు చేసి ఎస్‌టిఓలో జమ చేయకుండా ఆయన సొంతానికి వాడుకొన్నాడని ఆ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వాంకుడోత్ సునీత రమేష్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అనంతరం అదినిజమని తేలడంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా పంచాయతీ కార్యదర్శి కొత్తూరు సోమేశ్వరుని సస్పెండ్ చేశారు.

సిద్దేశ్వరుడి కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలం కోడవటూరు గ్రామం స్వయంభు సిద్దేశ్వర స్వామి సిద్దులగుట్ట మహా బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం రోజు రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రానున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు, సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డి ,ఎంపిటిసిల పోరం మండలం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, ఎండి షబ్బీర్, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉర్దూ టీచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగాం జిల్లా మైనారిటీల సంక్షేమశాఖ బెస్ట్ ఉర్దూ టీచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం కోరుతున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికిగాను ఉర్దూ పాఠశాల/కళాశాలల బెస్ట్‌ఉర్దూ టీచర్‌అవార్డుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లాకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయులకు, జూనియర్ కళాశాల నుండి ఒక ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడికి అవార్డ్ లను ప్రదానం చేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ఉర్దూ కళాశాలల ఉపాధ్యాయులు ఉర్దూ భాషాభివృద్ధికి మెరుగైన పనితీరు కనబరిచినందుకు ఈ అవార్డు ఇవ్వబడుతుందన్నారు. దరఖాస్తు పాఠశాలలోగాని, డీఎండబ్ల్యుఓఆఫీసులోగాని, డీఈవో కార్యాలయంలో పొందవచ్చునన్నారు. పూర్తిగా నింపినమాత్రమే అంగీకరిచబడతాయని, ఈ ఫారంలను తెలంగాణ ఉర్దూఅకాడమీ, నాల్గవ అంతస్తు హజ్ హౌస్, హైదరాబాద్ నేరుగా గాని, పోస్ట్ ద్వారా గాని పంపించవచ్చునన్నారు.

నేడు మహా అన్నదానం



నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నేడు పాలకుర్తిలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తిలో మహా అన్నదాన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, నాయకులు నారగోని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు



నవతెలంగాణ-కలెక్టరేట్

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మత్తు పదార్థాల నియంత్రణపై విద్యా, వ్యవసాయ, ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు/కళాశాలల్లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తోన్న బ్యాగ్ డే ను సమర్థవంతంగా నిర్వహించాలని, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ప్రతి పదిహేను రోజులకోసారి విస్తత ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలన్నారు. యువత మత్తుకు బానిస కావొద్దని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం గురించి ఫిర్యాదు చేయడానికి డయల్ 100 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా ఎస్హెచ్‌ఓలకు, పోలీసు అధికారులకు, కలెక్టరేట్ లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎటువంటి భయాలు, అపోహలకు గురికావొద్దని ఈ విషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ.5వేల నజరానా ఇస్తామని ప్రకటించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఏఓ రామారావునాయక్, డీఈఓ రమేష్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుందారంలో స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని కుందారం జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీకాంత్ హెచ్ఎంగా ఎం.రేణుక డీఈవోగా విధులు నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు 6 నుంచి పది తరగతులకు వివిధ సబ్జెక్టులను చక్కగా బోధించారు. చివరగా తదనంతరం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో హెచ్ఎం బిట్ల రవిశంకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను స్వీయ క్రమశిక్షణను పెంపొందిస్తాయని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసచారి, పి.వెంకటేశ్వర్లు, కె.రమాదేవి,వి.శ్రీనివాసచారి, బి.రాములు, ఎం.సుధారాణి, ఎం.రజని, సిద్ధార్థలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిరంతరం జరగాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ వెనుక ఉన్న 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం సందర్శించి నిర్వహణ తీరును విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయం, సాయి నగర్, జ్యోతినగర్, కలెక్టర్ ఆఫీస్,సూర్యాపేట రోడ్ ల విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు వివరిస్తూ జిల్లాలో 78 సబ్ స్టేషన్ లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. అనంతరం కలెక్టర్ రికార్డులను పరిశీలిస్తూ ఆన్లైన్ విధానం చేపట్టాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అడిగి తెలుసుకున్నారు. లాగ్ బుక్ నిర్వహించాలన్నారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట ఆపరేషన్ డి.ఈ. లక్ష్మీనారాయణ రెడ్డి, టెక్నికల్ డి.ఈ.గణేష్, ఏ.డి.ఈ. జనగామ ఆపరేషన్స్ వేణుగోపాల్, పట్టణ ఏ.ఈ.-2 పి.చంద్రమోహన్ తదితరులు

సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేస్తా

- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



నవతెలంగాణ-జనగామ

నిజాయితీగా, నిబద్ధతతో ఉపాధ్యాయ, విద్యా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో మండలిని ఉపయోగించుకున్నానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణంలోని టిపిటిఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు ప్రజాసమస్య పట్ల స్పందించినందునే ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నానన్నారు. ఈ ఎన్నికలు ధన రాజకీయాలకు, నిబద్ధతతో పనిచేసేవారికి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసిన ఆరేళ్ల నిజాయితీగా, నిబద్ధతతో, ఉపాధ్యాయ ,విద్యా సమస్యలను ప్రభుత్వం దృష్టికి మండలిలో కృషి చేశానన్నారు. ప్రాతినిథ్యాలు, పోరాటాలు చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్క రించానని, ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలున్నాయన్నారు.

కొంతమంది అభ్యర్థులు కులం పేరుతో, మతం పేరుతో విభజించాలని చూస్తున్నారని, మరి కొందరు డబ్బులు పంపిణీ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి అనైతిక పనుల ద్వారా ఎమ్మెల్సీగా ఎన్నికకావాలని చూస్తున్నారని, ఇది ఉపాధ్యాయులను అగౌరవపరచడమే అని అన్నారు. తాము చేసిన, చేయబోయే పనులేమిటో చెప్పకుండా ఎన్నిక కొరకు డబ్బులు పంపిణీ చేయడం లాంటి పనులద్వారా కొందరుస్థాయిని దిగజార్చుతున్నారని అన్నారు. నేను చేసిన పనులు నా నిజాయితీ,పనుల పట్ల నిబద్ధతనే తనను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల్లో ఆరకమైన విశ్వాసం కనిపిస్తుందన్నారు. 27న జరిగే ఓటింగ్‌లో సీరియల్ నంబర్ 4 కు ఎదురుగా 1 నెంబర్ వేసి గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం అలుపులేకుండా కృషిచేసి అనేక సమస్యలు పరిష్కరించారని తెలిపారు. నర్సిరెడ్డి గెలుపు ఉపాధ్యాయుల గెలుపు అన్నారు.

టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలన్నా, విద్యారంగం ప్రభుత్వ పరిధిలోనే ఉండాలన్న నర్సిరెడ్డిలాంటి ప్రగతిశీల భావజాలమున్న వ్యక్తి గెలుపు అవసరమని అన్నారు.

ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, వెంకటేష్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాజు, అంకూషావలి, జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, టిపిటిఎఫ్ జిల్లామాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, నాయకులు కృష్ణ, శ్రీరాములు, కృష్ణమూర్తి, వసంత్‌నాయక్, రాజిరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హరిహరుల క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, అంకురార్పణ, రిత్విక్ వరుణ, ధ్వజారోహణ, వేద స్వస్తి, అభిషేకములతో బ్రాహ్మణుల వేదమంత్రములచే మంగళవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబుతో పాటు ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు 26న జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి సర్వంసిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సర్వం సిద్ధం చేశామని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, డివిఆర్ శర్మ మత్తగజం నాగరాజు లతోపాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సోమన్న ఆలయం సర్వం సిద్ధం కావడంతో ఏర్పాట్లను ఆర్డీఓ డిఎస్.వెంకన్న మంగళవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హనుమాన్‌నాయక్, సుహాసిని, డిపిఓ స్వరూపతో కలిసి సందర్శించి పరిశీలించారు. బుధవారం జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి భక్తులు వేలాదిగా హాజరవుతారని, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆలయ సిఎఫ్ఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్ఐ రాకేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంతి పాల్గొన్నారు.

దాతల సహకారంతో భక్తులకు పండ్లు : ఈవో మోహన్ బాబు

మహాశివరాత్రి సందర్భంగా 26న జాగరణతో పాటు స్వామి వారి కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు దాతల సహకారంతో పండ్లు అందిస్తున్నామని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : డీసీపీ రాజమహేంద్రనాయక్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పోలీసులకు సూచించారు. మంగళవారం ఆలయ సమీపంలో గల పోలీస్ కంట్రోల్ రూమ్ లో వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య తో కలిసి మాట్లాడుతూ భక్తుల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, వర్ధన్నపేట సిఐలు గట్ల మహేందర్ రెడ్డి, శ్రీనివాసరావు లతోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (41) సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున (41) సిట్టింగ్ స్క్వాడ్ లు, (41) చీఫ్ సూపరింటెండెంట్ లు, (41) డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు సందేహాల నివత్తికి 9000293231, 9989544981 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్లాట్లు కోల్పోతున్న బాధితుల అవార్డుల జాబితాను ప్రకటించాలి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ఎన్‌హెచ్‌హైవే 165 రోడ్ నిర్మాణంలో ప్లాట్లు కోల్పోతున్న బాధిత యజమానుల అవార్డుల జాబితా ప్రకటించాలని హైకోర్టు న్యాయ వాది, సామాజిక వేత్త సాధిక్ అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణంలోని సాదిక్ ఫౌండేషన్ కార్యాలయంలో బూడిదిగోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణం నుండి దుద్దెడ వరకు నిర్మాణం జరుగుతున్న ఎన్‌హెచ్ 165 రోడ్డులో ఏకశిలా పెట్రోల్ పంపు వెనకాల ఎన్‌హెచ్ 163 నుండి జనగామ రైల్వే ట్రాక్ వరకు ప్లాట్లను కోల్పోతున్న వందలాదిమంది ప్లాటు యజమానులు ఆందోళన చెందుతున్నారు అని తెలిపారు. వారి పేర్ల జాబితా అవార్డు వివరాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సర్వేపనులను వేగవంతంచేసి బాధితులకు ప్రైవేటుమార్కెట్ ఆధారంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో కష్టన ప్లాటలకు కోర్బి భవిష్యత్తు ఉపయోగాల కోసం అని ప్లాట్లు కొనుక్కుంటే పేదలు, మధ్యతరగతి, రైతులు, కార్మికుల కొనుక్కున్న ప్లాట్లనుండి హైవే రోడ్డునిర్మాణం జరగడం బాధాకరమన్నారు. అభివృద్ధికి వారి సొంత ప్లాట్లను త్యాగం చేసి ఇస్తున్న బాధితులను వెంటనే గుర్తించి వారి భూమిని సర్వే పనులను సత్వరం పూర్తిచేసి అవార్డు జాబితాను విడుదల చేసి ప్రస్తుతం మార్కెట్ విలువకు ఆధారంగా గజానికి రూ.15వేల చొప్పున ఇవ్వడం సమంజసం అన్నారు. దీనికోసం జిల్లా కలెక్టర్ ప్లాట్లు కోల్పోతున్న వారిబాధను చూసి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు న్యాయం జరగడానికి ఎలాంటి ప్రజా పోరాటాలు,న్యాయ పోరాటానికైనా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ హైవే ప్లాట్లు యజ మానుల బాధిత కమిటీ ఉపాధ్యక్షులు యేల జనార్ధన్ సలహాదారులు బిర్రు స్వప్న కార్యదర్శి వేమునూరి రాజేంద్రప్రసాద్ సహాయ కార్యదర్శి వేలంగిని కోశాధికారి గుడెల్లి కృష్ణారెడ్డి నల్ల యాదగిరి గాజుల శేఖర్ ఏనుగుల సునీత పబ్బ సుధాకర్ భూపతిరెడ్డి శ్రీనివాస్ విజయ్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

15శాతం బడ్జెట్ కేటాయించాలి

లింగాలఘణపురం : రాబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి కచ్చితంగా మొత్తం బడ్జెట్ లో 15శాతం విద్యా రంగానికి కేటాయించాల్సిన అవసరం ఉందని అలా చేయనిపక్షంలో ఈ ప్రభుత్వం ప్రజల ఆగ్రహావేశాలకు అసంతృప్తి కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ అన్నారు. మండలంలోని నెల్లుట్ల శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో మాట్లాడారు.

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించేందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లు ఉపయో గపడతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఇందిర మహిళాశక్తి పథకం కింద ఏర్పాటుచేసిన శ్రీ అన్నపూర్ణేశ్వరి మెస్‌ను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో లత శ్రీ మహిళా సంఘం సభ్యులు బంగి వీణ, డి.శ్రీలత, జె.మణిదీపిక లు కలిసి ఈ క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. మున్సిపల్ స్థలంలో నిర్మించిన ఇందిరామహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణం కొరకు రూ.45 లక్షలు ఖర్చు కాగా రూ.20 లక్షలు బ్యాంకు రుణం అందించినట్లు మెప్మా అధికారి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా మణులు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, సాధికారిక దిశగా కొనసాగాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలని తోటివారికి ఆదర్శంగా నిలవాలన్నారు. క్యాంటీన్ నిర్వహణ పట్ల నిర్వాహకులు అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యతమైన రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ పేరుతెచ్చుకోవాలన్నారు. పరిశుభ్రత అత్యంత ప్రధానమైనదని మర్చిపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రామీణఅభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మెప్మా అధికారి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

- **డిఐఈఓ జితేందర్ రెడ్డి**

నవతెలంగాణ-జనగామ



విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాటు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి అని డిఐఈఓ జితేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ,జనగామ నందు చదువుతున్న ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, సమయపాలన పాటిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షల పై దృష్టి పెట్టి, సబ్జెక్టుల వారిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని, ఎలాంటి భయాందోళనకు గురికాకుండా, ప్రశాంతతతో పరీక్షలు రాయాలన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు విద్యార్థులు ఎప్పుడు సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

ఉత్తీర్ణత కొరకు అధ్యాపకులు చేస్తున్నకృషిని కొనియాడారు. అలాగే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే ఇంటర్ బోర్డు పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, కాపర్తి శ్రీనివాస్, మహమ్మద్ ముక్తాదిర్, షహనాజ్ తారనం, సబిహా బేగం, తిరుమలేష్, శంకర్,,, ఇశ్రాత్ భాను, రేఖ, సమ్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మధు, సురేష్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సోమన్న జాతరతో మెరుగైన రోడ్లు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్ల పొదలు ముండ్ల కంప తొలగింపు పాలకుర్తి నుండి స్టేషన్‌ఘన్‌పూర్ కు గల ప్రధాన రహదారిపై ఇరువైపులా ఇంతకాలం చెట్లపొదలు, ముళ్ళకంపతో ప్రమాదాలు జరిగే విధంగా ఉండేది. పాలకుర్తిలో మహా శివరాత్రికి జరగనున్న శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి జాతరను పురస్కరించుకొని రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను ఇటీవల తొలగించారు. ఇదేవిధంగా పాలకుర్తి గ్రామానికి నలువైపులా పార్కింగ్ కోసం చెట్ల పొదలను కూడా తొలగించి శుభ్రం చేశారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని అయినను రోడ్లుబాగు చేసినందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పవిత్ర రంజాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లిఅదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మార్చి 2 నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్అండ్‌బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ మార్చి 2 వరకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాత్రి 11:30 గంటల వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మాసంలో ప్రతి శుక్రవారం, ముఖ్యమైన రోజుల్లో మసీదుల వద్ద ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, ఆశాలను నియమించాలని, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలన్నారు.

ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోని మసీదుల్లో ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హుస్సేన్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి.

● పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ కృష్ణ కిషోర్

నవతెలంగాణ-మరిపెడ



ఈనెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నలగొండ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 49 పోలింగ్ కేంద్రాన్ని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ పరిశీలించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట మరిపెడ సీఐ ఎస్.రాజ్ కుమార్‌గౌడ్, మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఏఎంసీ డైరెక్టర్ బానోతు గోపాల్‌నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర:



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని తొర్రూర్ ఏఎంసీ డైరెక్టర్, రామచంద్రుతండా ఎన్నికల ఇన్‌ఛార్జ్ బానోతు గోపాల్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రుతండాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రూపు తగాదాలకు తావు లేకుండా, పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయంతో పని చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. తండాలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతాననన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు వెంకన్న, దసురు, పాపా, మాంజీలాల్, అమర్ సింగ్, సోమని, మంగు, రాములు, బోడియా, బలియా, రవీందర్, జిమిలాల్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలందించాలి



● కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

● కలెక్టరేట్‌లో ప్రభుత్వ శాఖల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

కలెక్టర్ రేట్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని, ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్‌ను తనిఖీ చేశారు. వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్య బోధనలు అందించాలని, క్లాస్ రూమ్‌లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైన వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రిలోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎస్‌సీడీ, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు. ఓపీ రిజిష్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యమని ఆసేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టనవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బందితో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధమైయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 1112 మంది మేల్, 551 మంది ఫిమేల్, మొత్తం 1663 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 26వ తేదీన ఫాతిమా హైస్కూల్‌లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికల నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుమోహన్‌రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డీఏఓ విజయనిర్మల, డీహెచ్‌వో మరియాన్న, డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, డీడీ గ్రౌండు వాటర్ సురేష్, సీపీవో సుబ్బారావు, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీపీవో హరిప్రసాద్, డీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్‌ను సవరించి నిధుల పెంపు కోసం పోరాడాలి

● రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ అనుకూల పేదల వ్యతిరేక బడ్జెట్‌గా ఉందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రజలపై దాని ప్రభావం అనే విషయంపై జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసెమినార్‌కు ఆకుల రాజు, గుణగంటి రాజన్న, గోడిషాల వెంకన్నలు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక సర్వే దేశంలో సరుకుల అమ్మకాలు తగ్గిపోయాయని, తగ్గిన వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు పడిపోయాయని పేర్కొంటే మోడీ ఎందుకు స్పందిచడం లేదన్నరు. 22 కోట్ల ప్రజలు రోజుకు రూ.300 మాత్రమే వేతనం పొందుతున్నారని, మోడీ ప్రభుత్వం మాత్రం నెలకు రూ.4628 తో కుటుంబం బతకాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. అన్నారు. స్థూల జాతీయోత్పత్తి పెంచకుండా వికసిత భారత్‌ను ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ సరళీకృత ఆర్థిక విధానాలనను మరింత వేగంగా అమలు జరిపేందుకు దోహదం చేస్తుందన్నారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, కౌలు రైతుల ఊసె బడ్జెట్‌లో లేదన్నారు. బడ్జెట్‌లో సవరణలు చేసి సంక్షేమ పథకాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

● విద్యుత్ శాఖ ఎస్ఈ జె.నరేష్

● రూ. 9.23 లక్షలతో బ్రేకర్ ఏర్పాటు

నవతెలంగాణ-మరిపెడ



విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ జె.నరేష్ అన్నారు. మండలంలోని ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్‌ను ఎస్ఈ నరేష్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న గూడూరు మండలం విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, మరిపెడ మండలం వీరారం, బోట్యతండా గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేదన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడవలసి వచ్చిందన్నారు. వారి అభ్యర్థన మేరకు వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షల నిధులు వెచ్చించి సపరేట్‌గా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ఈగ్రామాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండదని తెలిపారు. ఈరెండు గ్రామాలకు నేటి నుంచి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కారానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కన్‌స్ట్రక్షన్ డీఈ సునీతాదేవి, తొర్రూర్ డీఈ మధుసూదన్, మరిపెడ ఇన్‌ఛార్జ్ ఏడిఈ, ఎల్లంపేట ఏఈబి. అజయ్, ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్ రెడ్డి, డీఈ విద్యాసాగర్, చిన్న గూడూరు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్ ఇంజనీర్ రుబీనా, లైన్‌మెన్లు, లైన్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కెరీర్ పై దృష్టి సారించాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి కెరీర్‌పై దృష్టి సారించాలని తెలంగాణ ఆదర్శ పాఠశాల గుర్తూరు నందు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు అధ్యక్షతన మోటివేషన్ అండ్ కెరీర్ గైడెన్స్ నిర్వాహకుడు ఆర్.బుచ్చయ్య ఆధ్వర్యంలో 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటివేషన్ కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి, కెరీర్ పైన దృష్టి పెట్టి త్రిశూల వ్యూహాన్ని పాటిస్తూ రాబోయే పబ్లిక్ ఎగ్జామ్స్‌ని ఎదుర్కోవాలని, ప్రతి విద్యార్థి కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ చదవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో గొప్ప స్థాయిలో ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, స్రవంతి, ఎం.నరసింహారావు, రాజు, వెంకన్న, లింగయ్య, జె.నరసింహారావు, రఫీ, కోటేశ్వరరావు, బసవయ్య, హరికృష్ణ, కృష్ణ ప్రకాష్, మల్లయ్య వీణ, రజిత , వరప్రసాద్, భూపాల్, యాకాబరం విద్యార్థులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు..!

● మధ్యాహ్నం 12 గంటలైనా తెరవని కార్యాలయం..?

నవతెలంగాణ-మరిపెడ



ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సమయపాలన పాటించడం లేదనేది విమర్శలు వస్తున్నాయి, ఈనేపథ్యంలో మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం మధ్యాహ్నం 12 గంటలైనా ఆఫీసుకు తాళాలు తీయని పరిస్థితి కనిపించింది. మండలంలో ఇదొక్కటే కాకుండా మరెన్నో ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించటం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న పలు కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది తరచుగా ఆలస్యంగా రావడం అనేది ఆనువాయితీగా మారింది. సమయపాలన పాటించకుండా వచ్చిన అధికారులు మాత్రం హాజరేసుకుని ఆఫీస్ టైం పూర్తికాకుండానే మధ్యలోనే వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది. ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందితో కమిట్‌మెంట్‌తో రోజుకు ఒకరిద్దరు ఆలస్యంగా వస్తుండడంపై ప్రజలు అగ్ర వ్యక్తం చేస్తున్నారు. పనులు పోగొట్టుకొని అధికారులను కలవటానికి కార్యాలయానికి వస్తున్న ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యాలయాలపై పర్యవేక్షణ లేక సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయ అధికారి వివరణ కోసం కాల్ చేయగా స్పందించలేదు.

కోనేటి గర్భమున కొలువైన.. శ్రీఆగస్టేశ్వర స్వామి ఆలయం

● అబ్బాయి పాలెంలో..

మూడు రోజుల పాటు గుట్ట జాతర

నవతెలంగాణ-మరిపెడ





శ్రీ అగస్తేశ్వర మహర్షి మహా తపస్వి త్రేతా యుగంలో అఖండ భారతదేశం పర్యటన చేస్తున్న కాలంలో దక్షిణ దిశవైపు ప్రయాణిస్తున్నప్పుడు మార్గంమధ్యమంలో అబ్బాయిపాలెం గ్రామ శివారు కొండపైన 'శ్రీ స్వయంభుశివలింగం ప్రతిష్టించారు. ప్రతినిత్యం గంగ అభిషేకానికి సృష్టించిన కోనేరుకు కావీలో ఉన్న జీవనది గంగ ప్రవాహం నిత్య ద్వారా అని చెప్పుకుంటారు. కోనేటి గర్భాన మహాశివుడు కొలువై ఉన్నాడని ప్రసిద్ధి చెందింది. కొండ చుట్టూ ప్రాంతంలో ఔషధం మొలకలు కలిగిన వృక్షాలు కలవు. రమణీయమైన మైదాన ప్రాంతంలో అగస్తీశ్వ మహర్షి పేరు మీదనే ఆనాడు అగస్తప్పయ్యపాలెంగా గ్రామం ఏర్పడింది, అది రానురాను వాడుక భాషలో అబ్బాయిపాలెం గ్రామంగా పిలువబడుచున్నది. మహాశివరాత్రి పర్వదినంలో నియమినష్టలతో ఉపవాసం, జాగారం, చేసిన వారికి ముక్తిని ప్రసాదించే భాగ్యం కలుగుతుందని ప్రతీతి, భాద్రపద మాసంలో ఆకాశ మార్గాన దివ్యమైన ప్రకాశం దర్శనమిచ్చే "జ్యోతి స్వరూపుడు" శ్రీ అగస్తేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి పులిహోర, బెల్లం, పానకం ఇక్కడ విశిష్టత కలిగిన స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకోబడును.

● నేటి నుండి మూడురోజులపాటు జాతర..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో గుట్ట జాతర జరుగుతుందని శ్రీఅగస్తేశ్వర స్వామి ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ శర్మ తెలిపారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ 25న గ్రామంలోని గర్భ గుడి నుండి స్వామివారిని ఊరేగింపుతో గుట్టమీదికి చేరుతారని తెలిపారు. 26న మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అభిషేకాలు జరుగుతాయని, అదే రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందన్నారు. 27న అభిషేకాలు, అర్చనలు, పూజలు ఉంటాయన్నారు. 28న అర్చనలు మొక్కుబడులు ఉంటాయని, సాయంత్రం 6 గంటలకు అమ్మవారిని ఊరేగింపుతో అబ్బాయి పాలెం గ్రామంలో ఉన్న గర్భగుడికి చేరుకుంటారని పూజారి ప్రసాద్ శర్మ తెలిపారు. ఇదే సందర్భంగా గుట్ట జాతరకు వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి దాతలు ముందుకు రావాలని పూజారి కోరారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ఈజాతరకు కురవిలో జరిగే వీరభద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. గుట్ట తిరునాళ్లకు వస్తున్న భక్తులకు ఉచిత వైద్య, సౌకర్యంతో పాటు" తాగునీటి సౌకర్యం" కల్పించడం జరుగుతుందని వివరించారు. కావున పరిసరాల ప్రాంతంలో ఉన్న ఖమ్మం, నల్గొండ, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని పేర్కొన్నారు.

ప్రలోభాలకు.. తెరలేపిన అభ్యర్థులు..

● తాయిలాలను తిరస్కరించాలి..

● ఉపాధ్యాయ, అధ్యాపకులకు టీఎస్ యూటీఎఫ్ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మురళీకృష్ణ, ఎస్‌కే. యాకూబ్‌లు విమర్శించారు ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారని ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు రూ. 2000 ఫోన్ పే చేసి ఫూల్ అని మెసేజ్ పంపారని, కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారని తెలిపారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ. 1000, ఖమ్మంలో రూ. 2000, మహబూబబాద్ జిల్లాలో రూ.5000 పంపిణీ చేసినట్లు సమాచారం అందిందన్నారు. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ.2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసిందన్నారు. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ.2 నుండి రూ.5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారని, వారిని అభినందిస్తున్నట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించింది. విద్యావంతులు మేధావులైన ఉపాధ్యాయులు వివేకంతో ఆలోచించాలని కోరారు. సమాజ మార్పులో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయ అధ్యాపక వర్గం అవినీతి, అక్రమ కార్పొరేట్ ఉన్మాద శక్తులను శాసనమండలికి పంపకుండా అడ్డుకోవాలని కోరారు. శాసనమండలిలో డాక్టర్లు ఇంజనీర్లు కాకుండా కేవలం అధ్యాపకులకే రాజ్యాంగం హక్కు కల్పించిందని ఆహక్కును బతికించుకోవాలంటే భవిష్యత్తులో ఉపాధ్యాయులు గెలవాలన్న, ప్రభుత్వ ఉపాధ్యాయ రంగం బతికించుకోవాలంటే ఉపాధ్యాయులను నీతి, నిజాయితీ కలిగిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

చదువు ద్వారానే విద్యార్థులకు భవిష్యత్తు

● అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టోప్పో

● బీఎస్ఎస్ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-గార్ల:



చదువు ద్వారానే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ తొప్పో అన్నారు. ఎయిడెడ్ పాఠశాల గుర్తింపు కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకున్న స్థానిక బంజార సేవా సమితి ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా బీఎస్ ఎస్ పాఠశాలలో తరగతి గదులు, వంట గదులు, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, క్రీడ స్థలం తదితర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి పాఠశాల నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట డీఈవో రవీందర్‌రెడ్డి, డీటీడీవో సైదారాం, ఎంపీడీవో మంగమ్మ, ఐటీడీఏ ఎఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, బీఎస్ ఎస్ నిర్వహకులు జోగి రాం నాయక్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-గార్ల:



ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి నిరంతరం చట్టసభలలో తన గొంతును విని పిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపిం చాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ కోరారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులను కాపాడుకోవాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటి చేస్తున్న నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని అధ్యాపకులు, ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుగులోతు భద్రు నాయక్, గుగులోతు బాలాజీ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కవిత విమర్శలు

● వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత లేదు

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలను ఖండిస్తూ మంగళవారం కేసముద్రం మార్కెట్ యార్డ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలుకు పోయి తెలంగాణ పరువును బజారు పాలు చేసిన నువ్వు మా వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని, మహబూబాబాద్ జిల్లాకి చెందిన 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎక్కడ పోయావు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక స్థానిక నాయకులు కవితని తీసుకొచ్చి ప్రజల మీద కపట ప్రేమ చూపెడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కేసంద్రం పీఏసీఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసంతరావు ఓలం రమేష్, ఎండీ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, దామర కొండ ప్రవీణ్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, సామ సుధాకర్, వేణు, బేలియా, కనుకుల రాంబాబు, తరాల సుధాకర్, బోడ విక్కీ, బన్‌శెట్టి వెంకటేష్, శ్రీనివాస్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా

నవతెలంగాణ-తొర్రూర్



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తొర్రూరు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం పూర్తిగా విస్మరించిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్, ప్రైవేట్ బస్సులను రద్దుచేసి, ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయాలని, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు యాదగిరి, చారి, బాబు, సరియా, కేవీ రమణ, బిఆర్.చందర్ ,రమేష్, సీహెచ్.వనజ, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

పాలకుర్తికి ప్రత్యేక బస్సులు

● ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం పట్టణ కేంద్రంలో బుధవారం ఉదయం 5 గంటల నుండి పాలకుర్తి శివాలయం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తొర్రూర్ నుండి పాలకుర్తికి పెద్దలకి రూ.80, పిల్లలకి 40 రూపాయల చార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని తొర్రూర్ పట్టణ పరిసర ప్రాంత గ్రామాల వాసులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాలలో భోజన విరామ సమయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్ర చారి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం నూతన క్యాలెండర్-2025, అలాగే స్టిక్కర్ క్యాలెండర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 317 జీవో పరిష్కారం, సీపీఎస్ రద్దు తెలుగు ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌యూపీపీఎస్ సభ్యులు, ఉపాధ్యాయులు భిక్షం, లక్ష్మీనారాయణ, రామేశ్వర్‌రావు, శ్రీనివాస్, బి.రవీందర్, సుధాకర్, లక్ష్మయ్య, నజీమా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం ఫిబ్రవరి 26, 2025

నైనగుహల్లో శివరాత్రి వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలో కొయ్యూరు పీవీనగర్, అడవీసోమనపల్లి వంతెన సమీప అటవీ ప్రాతంలోని నైనగుహల రామలిం గేశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. మహాశివరాత్రి వేడు కలకు సంబంధించిన ఆహ్వాన ప్రతాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, బొగ్గు తవ్వ కాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ, కొయ్యూర్ పోలిస్‌స్టేషన్, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, సందర్శకులకు ఆహ్వాన కరపత్రాలు అందజేసినట్టు చెప్పారు.

విద్యుత్ ఉద్యోగులకు సెఫ్టీ కిట్స్ అందజేత



నవతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళ వారం విద్యుత్‌ఉద్యోగులకు సేఫ్టీ కిట్లను ములుగు డీఈ నాగేశ్వరావు, ఏడీఈ అకిటి స్వామి అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భా గంగా నిరంతర విద్యుత్ అందిచాలనే లక్ష్యంతో సేఫ్టీ కిట్లు, జాకెట్లు, టార్చిలైట్లు, టూల్స్, తదితర వస్తువులను అంద జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ హనుమాన్ దాస్, విద్యుత్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకు సహకరిస్తా

ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ- ములుగు



జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ అందచేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణ లో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. ఆ సమయంలో వారికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులను అభినందించారు. టీఎస్‌జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కుమార్ మాట్లాడుతూ జర్నలి స్టుల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరి నాథ్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళను చేరదీత

తల్లిదండ్రులకు అప్పగింత : సఖి సీఏ గాయత్రి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆమతిస్థిమితం లేని మహిళలను రెస్క్యూ చేసి ఆమేను సఖి సెంటర్ కు చేర్చి వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు మంగళవారం భూపాలపల్లి సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు. గాయత్రి మా ట్లాడుతూ... మతిస్థిమితం లేని యుక్త వయసు మహిళ వస్త్రాలు లేకుండా తిరుగుతుందని మహిళా హెల్ప్ లైన్ 181 కి ఫోన్ ద్వారా రాజబాబు అనే రిపోర్టర్ సమాచారం అందించాడన్నారు. తక్షణమే మహాదేవపూర్ సిడిపిఓ రాధిక,సూపర్వైజర్ భాగ్యలక్ష్మి సహాయంతో అంగన్‌వాడీ టీచర్ కళ్యాణి ద్వారా సఖి సెంటర్‌కి తీసుకు వచ్చినట్టు చెప్పారు. బాధిత మహిళ మానసిక పరిస్థితి బాగా లేదని అన్నారు. భోజనం పెట్టించి, కొత్త బట్టలు వేసి సఖి సెంటర్‌లో ఆశ్రయం ఇచ్చి ఆమె వివరాలను సేకరించామన్నారు. బాధిత మహిళ పులి సంధ్యరాణి తండ్రి అంకుస్ కాటారం అని తెలపిందన్నారు. కాటారం ఎస్సై అభినవ్ సహాయంతో బాధిత మహిళ కుటుంబ వివరాలను సేకరించి కాటా రంలోని తన ఇంటికి తీసుకువెళ్లి బాధితురాలు తండ్రి అంకుష్‌కు బాధిత మహిళ సంధ్యారాణిని- బావ స్వరూప రాణి, పోషంకు అప్పగించినట్లు తెలి పారు. మహిళను నిర్లక్ష్యం చేయకుండా హాస్పిటల్‌లో చేర్పించి వైద్యం అం దించాలన్నారు. కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి అవసరమైతే సంధ్యా రాణికి వైద్యం కోసం సఖి సెంటర్ నుండి సహాయ సహకారాలు అందిస్తా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ సరిత, మల్టీపర్పస్ సుమలత పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

టీయూఎఫ్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రమైన తాడిచెర్లలో మంగళ వారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) జిల్లా అధ్యక్షులు యా దండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టీయూఎఫ్ ఫోరమ్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తాడిచెర్ల పోస్టుపీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడారు. ఉద్య మకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్ ఇవ్వాల న్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మెనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారా యణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య జునగరి పద్మ ముద్దుల విజయ, కుర్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేత దూదిపాల రాజిరెడ్డి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎ మ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం మండలంలోని చల్లగరిగా గ్రామ కాంగ్రెస్ నేతలతో కలిసి వారి ఇంటికి వెళ్లి రాజిరెడ్డి కుటుంబ సభ్యుల ను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు. అనంతరం రా జిరెడ్డి చిత్ర పటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని వారి కుమారుడు వాసుదేవరెడ్డికి చెప్పారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎండీ మొయినుద్దీన్ గారి కుమారుడి రిసెప్షన్ వేడుకలు మంగళవారం జరిగాయి. భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి క స్తూరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సతీష్‌గౌడ్ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కుడు మారపల్లి రాజ కొంరయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కుమారి రమాదేవి, యూత్ కాంగ్రెస్ మండలనాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,అంబాలా ఆనందం, బండ సంభాశివరాజ్, మారెపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు

బీఎస్పీలో బారీగా చేరికలు

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ ధనాకర్ కృషితో, మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీలో ముమ్మర చేరికలు జరిగాయి. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్‌వర్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రామ్ బాబు, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు కటి నేత్రానందు, ప్రధాన కార్యదర్శి బొల్లే సతీష్ సోడి గణేష్, పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి

నవతెలంగాణ-చిట్యాల

రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలని, అగ్రవర్ణ రాజకీయ పార్టీలను బొంద పెట్టాలని బీఎస్పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాల మండల అధ్యక్షులుగా బొమ్మ సురేందర్‌గౌడ్ ఎన్నిక చేసినట్లు తెలి పారు. రాష్ట్రంలో రాబోయే రోజులు బహుజనులదేనని మన ఓటు బీఎస్పీకే అని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పార్టీ నిర్మాణంలో భాగంగా చిట్యాల మండల అధ్యక్షుడిగా బొమ్మ సురేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుగొండ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేటీకే-8 ఇంక్లైన్ 2 సిమ్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

కేటీకే - 8 ఇంక్లై లైన్‌లో
ఏఐటీయూసీ నల్ల బ్యాడ్జీలతో నిరసన
26న అన్ని మైన్స్ డిపార్ట్మెంట్‌లలో మెమోరాండం, నిరసన
27న జీఎం కార్యాలయం ఎదుట ధర్నా
ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-గణపురం



సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-8ఇంక్లైన్ ఓసి-3 యూజీ-2 సిమ్ ప్రైవేటీకరణను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కేటీకే 8 ఇంక్లైన్ ఓసి-త్రీ సిమ్2 ప్రైవేటీకరణను వ్యతిరేకి స్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిర సన తెలిపారు. ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్‌తో కలిసి రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. కేటీకే ఓసి త్రీ సిమ్ ప్రైవేట్ కరణపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేటీకే 8 ఇంక్లైన్ ఓసి త్రీ యూజీలో ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపామని అన్నారు. ఈనెల 26న ప్రైవేటీకరణ పై భూపాలపల్లి అన్ని మైన్స్ డిపార్ట్ మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు, మెమోరండాలు అందజేసి నిరసన తెలి యజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. 27న భూపాలపల్లి జీఎం కార్యాలయం ఎదుట ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని అనంతరం జీఎంకు మెమోరండం ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. నూతన గనులు ఏర్పాటు చేయకుండా ఉన్న గనులలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను పనిలో దించి పనిచేస్తే సింగరేణికే కాకుండా ప్రభు త్వ ఆదాయానికి గండి పడుతుందని అన్నారు. ఈ ప్రైవేటీకరణ వల్ల సింగరేణిలో డిపెండెంట్ ఉద్యో గాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ఈ ప్రైవేటీకరణపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవా రీగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అం దులో భాగంగానే నల్ల బ్యాడ్జీలు నిరసనలు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వారి విధానాన్ని మార్చుకొని 8 ఇంక్లైన్ సిమ్ 2ను ప్రైవేటీకరణ చేయడాన్ని ఉప సంహరించుకోవాలని కోరారు. 27న జరిగే జీఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఓసి త్రీ ఫిట్ సెక్రటరీ ఎస్ కృష్ణారెడ్డి, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి,శీను బాబు, ఫోర్ మెన్ రాజబాబు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ బ్రాంచ్ మహేం దర్, ఫిట్టర్ శీను, ఫిట్ కమిటీ సభ్యులు వీరయ్య ఐ శ్రీనివాస్ శంకర్ శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు : డీఎంహెచ్‌ఓ


నవతెలంగాణ- ములుగు

జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సదు పాయాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాలరావు అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధి జాకారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో జరుగుతున్న, జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్‌కు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సమన్వయంతో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి విపిన్ కుమార్, జిల్లా అసంక్రమక వ్యాధుల నియంత్రణా ధికారి డాక్టర్ పవన్ కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యం, పోషణ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ అనేశ్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ సంజీవరావు, సాంబయ్య, డీపీఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, ఆర్‌బిఎస్ కే డాక్టర్స్ శ్రీలత, మల్లికార్జున్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ జితేందర్, నవ్య, సూపర్వైజర్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎరగడి మంటలతో మామిడి తోట దగ్ధం

రూ.5లక్షల నష్టం : బాధిత రైతు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన చేల చిన్న ఎర్రయ్య కు చెందిన ఐదు ఎకరాల మామిడి తోట ఎరగడి మంటలతో పూర్తిగా కాలి బూడిదయింది. గత రెండు రోజుల నుండి ఒడ్డుగూడెంలో జోగన్న గొర్రె గుట్ట నుండి మంటలు వ్యాపిం చాయి. సోమవారం సాయంత్రం సమయంలో పూర్తిగా కాలిపోయింది. తెల్లారి చూసేసరికి మామిడి తోటలో ఉన్న చెట్లని ఎరగడి మంటలతో పూర్తిగా దగ్ధమై పోయాయి. చేల చిన్న ఎర్రయ్య ఐదెకరాల మామిడి తోటలో 350 మామిడి మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. గతంలో 2021 సంవత్సరంలో నాబార్డ్ కింద రైతులకు మొక్కలు అందించినట్లు అవి పెద్దగా అయ్యాయని రైతు ఆవేదన చెందారు. మూడు హెచ్డిపిసి పైపులు, వందల మీటర్లు పూర్తిగా అగ్నికి కాలిపో యాయి. సోలార్ పెన్సిల్ బాక్స్ సెట్ గుడిసె తో సహా మొత్తం కాలిపోయింది. రైతు 5లక్షల నష్టంతో బాధపడుతూ పొలంలోనే బోరున విలపించాడు. చేల ఎర్రయ్య అనే ఆదివాసి రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. లేదంటే ఆత్మహత్య శరణ్యం అని వేడుకున్నాడు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

నవతెలంగాణ- ములుగు

కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ మాట్లాడుతూ ములుగు మండలం భూపాల్ నగర్ గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద స్రవంతి హాస్పటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం చేశామన్నారు. దాదాపుగా 100 నుండి 150 మంది వరకు ఉచితంగా టాబ్లెట్స్, బిపి షుగర్ టెస్టులు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్‌ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలి

ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్



ఈనెల 23 నుండి జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని విజయవంం చేయాలని ఎస్ఎ ఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కు మార్ కోరారు. మంగళవారం మండలంలోని గర్ల్స్ హై స్కూల్‌లో సంబంధిత కరపత్రాలను ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ గర్ల్స్ హై స్కూల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కుమ్మరి సుందర్ రాజ్, చెకుర్తి రామ్ చరణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎంఈఓతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నా మన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టెస్ట్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ గర్ల్స్ హై స్కూల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి సుందర్‌రాజ్, చేపట్టి రామ్‌చరణ్, కమిటీ సభ్యులు రఘు, తిరుపతి, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దళారులపై చర్యలు తీసుకోవాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రజాపంపిణీ (పిడిఎఫ్ బియ్యం) కాటారం సబ్ డివిజన్ గత కొంతకాలంగా పేదలకు అందడం లేదని, కొంతమంది దళారులు, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ కోరారు. భూపాలపల్లి జిల్లా ఏవో ఖాజా మహిద్దీన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కాటారం సబ్ డివిజన్ లోని మహాము త్తారం, మల్హర్, పలిమెల, మహాదేవపూర్, కాటారం తోపాటు భూపాలపల్లి జిల్లాలోని గణపురం, చిట్యాల, రేగొండ, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండ లాల్లో దళారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై రేషన్ డీల ర్లు, ప్రజల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి రాత్రిపూట జిల్లాలోని పలు రైస్ మిల్లులకు తరలిస్తు న్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు సిఎంఆర్‌పై తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారని తెలిపారు. పీ డీఎస్ బియ్యంను రైస్ మిల్లర్లు రేషన్ బియ్యం ర వాణా ద్వారా ప్రతి నెల కోట్ల రూపాయల దందా కొనసాగుతుందన్నారు. రేషన్ డీలర్లు లబ్దిదారులకు పంపిణీ చేయకుండా పైసలు ఇచ్చి నేరుగా దళా రులకు ఎక్కువ ధరకు రేషన్ బియ్యం అమ్ముకుం టున్నారని ఆరోపించారు. ఇలా రేషన్ బియ్యం కొనుగోలు చేసిన దళారులు రాత్రిపూట కాళేశ్వరం వంతెన మీదుగా మహరాష్ట్రకు తరలించి సొమ్ము చే సుకుంటున్నారన్నారు. అప్పుడప్పుడు కాటారం మ హదేవపూర్ కాళేశ్వరం పోలీసులు రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసులు పెడుతున్నారుని, విస్తతంగా దాడులు చేస్తే భారీగా అక్రమ రేషన్ బియ్యం దొరికే అవకాశం ఉందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవా ణా తతంగం మొత్తం రెవెన్యూ, సివిల్ సప్లైయర్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులకు తెలిసినప్పటికి పట్టించు కున్న దాఖలాలు లేవన్నారు. ఆయా శాఖల్లో పని చేస్తున్న కొంతమంది సిబ్బంది రేషన్ బియ్యం అక్ర మ రవాణాదారులు, రైస్ మిల్లర్లు ఇచ్చే సొమ్ముకు కుక్కర్తిపడి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకొని ప్రజా పంపిణి బియ్యం పేదలకు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు చే కూరి ఓదెలు, యువైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగరి అరవింద్, ఆదివాసి దళిత నాయకురాలు కాల్ నేను రాజమణి పాల్గొన్నారు.

పగిడిద్దరాజు జాతర పోస్ట్‌ఆవిష్కరణ

మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్

నవతెలంగాణ -తాడ్వాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని యాపల గడ్డలో మార్చి 5 నుంచి 8వ తేదీ వరకు అర్రెం వంశీయుల ఆధ్వర్యంలో జరిగే పగడిద్దిరాజు జాతరను విజయవంతం చేయాలని మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ అన్నారు. మంగళవారం పగిడిద్దరాజు జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు తెలిపారు. వనదేవత సమ్మక్క భర్త అయినా పగిడిద్దరాజు జాతరను భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యు) రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, మాజీ సర్పంచ్ సునీల్ దొర తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

ఉమ్మడి కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామా బాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భా గంగా మంగళవారం కాటారం మండల కేంద్రం లోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రచారం చేసారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ఈ కళాశాల ఏర్పడింద న్నారు. భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ఇం జ నీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ అవుతుందన్నారు, కళాశాలకు సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరి ష్కా రమయ్యేలాగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్ని కలలో వూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిబ్బందిని, బోధ నేతర సిబ్బందిని అభ్యర్థించారు. నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



మహదేవపూర్ : ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆ ల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా మండలంలోని సూరారం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చల్లా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. పట్టు భద్రులను కలిసి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమే ష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, యూత్ నాయకులు గొడిశేల మనీష్ రెడ్డి, ములకల శ్రీనివాస్, ఎనగంటి తిరుపతి, నాయకులు కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

పాత విధానాన్నే కొనసాగించాలి

నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీలో షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మంగళ వారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి, వాసం రజిని, సభక కుమారి, పద్మ అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టి ఎస్ ను కలెక్టర్ కార్యాలయం లో కలిశారు. పాత ఇసుక పాలసి ని కొనసాగించాలని కలెక్టర్ కి వారు వినతిపత్రం అందజేశారు. కొత్త విధానం లో కాంట్రాక్టర్ ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీ లు నిర్వీర్యం అవుతాయని నాయకులు తెలపడం జరిగింది. ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివా సీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సీనరేజ్ నిధులను డిఎం ఎఫ్టి కి కేటాయించడం సరికాదన్నారు. మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాల లో అభివ ద్ధి నిలిచిందన్నారు. సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీ లకు కేటాయించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతం లో గిరిజనేతరుల పట్టా భూముల్లో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని పేర్కొన్నారు. సొసైటి లకు జీత భత్యాలుగా షేర్ క్యాపిటల్ ప్రతి కిబిక్ మీటర్ కి మూడు రూపాయలు చెల్లిం చాలని అన్నారు. కిబిక్ మీటర్ కి ఇస్తున్న 220 రూపాయలు సరిపోవడం లేద న్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 500 రూపాయల వరకు పెంచాలని కోరారు. డంపింగ్ యార్డ్‌కి రూ.50వేలు చెల్లించాలన్నారు. కలెక్టర్ దివాకర స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతం లో ఇసుక విధానం లో ఎటువంటి మార్పులు ఉం డక పోవచ్చు అన్నారు. గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని వివరిం చారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు. గిరిజన చట్టా లకు ఎటువంటి విఘాతం కలగదు అన్నారు.డీసీఎస్‌ఓ సర్దార్ సింగ్ కలిసి విన తిపత్రం ఇచ్చారు. ప్రభుత్వానికి వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన రెండు వండలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
వరంగల్
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

నిర్దిష్ట పన్నుల లక్ష్యాన్ని సాధించాలి

నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.టీకే శ్రీదేవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లు అధికారులతో మంగళవా రం పన్ను వసూళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీ డబ్ల్యూ ఎంసీ వరంగల్ నుండి బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షలో వివరించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

● ఘనంగా.. ఆదర్శ పాఠశాల 10వ వార్షికోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ



విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో కార్పోరేట్‌కు ధీటుగా అందుతున్న సౌకర్యాలు, విద్యను సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. నెక్కొండ లోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన నిర్వహించిన పాఠశాల 10వ వార్షికోత్సవం, వీడ్కోలు కార్యక్రమానికి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ రత్నమాల, ట్రేయిని ఎస్సై మహేష్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య, పుస్తకాలు, స్టడీ మెటిరియల్, డ్రస్సులతోపాటు ఆంగ్లమాధ్యమంలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో భోధన, నిరంతర స్టడీపై పరీక్షలు నిర్వాహణ సాగుతుందన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు పాఠశాల స్థాయిల్లోనే పాఠ్యాంశాలపై పట్టుసాధిస్తే భవిష్యత్‌లో అన్ని రంగాల్లో రాణిస్తారని, తొలి మెట్టుగా నిలిచే ఈ రెండు దశల్లో విద్యార్థులను తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి మైమూద్, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, అధ్యాపకులు శేఖర్, రమేష్, అశోక్, శాలిని, దేవికిదేవి, స్వప్నశ్రీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలి

● వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.అజీమ్

నవతెలంగాణ-వరంగల్

వికలాంగులకు ప్రత్యేక దైవ దర్శనం కోసం ఏర్పాట్లు చేయాలని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.అజీమ్ అన్నారు. ఎండీ అజీమ్ ఆధ్వర్యంలో మంగళవారం పాపాయ్యపేట చమన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. అజీమ్ మాట్లాడుతూ బుధ వారం జరిగే మహా శివరాత్రి పండుగ సందర్భంగా తెలంగాణలోని వికలాంగులందరికీ మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుధవారం జరిగే మహాశివరాత్రి పండుగకు తెలంగాణలోని అన్ని శివాలయాలలో వికలాంగులకు ప్రత్యేక దర్శనం కోసం క్యూ లైన్‌ను ఏర్పాటు చేయాలని అన్ని దేవస్థానాల ముఖ్య నిర్వహణ అధికారులను పత్రికాముఖంగా కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై.సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి ధీకొండ సాయిరామ్, సాధిక్, చెన్నూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోనే జగదీశ్వర్ తెలిపారు. మంగళవారం జరిగిన పూజా కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు. అనంతరం శివపార్వతులను ఊరేగించారు.

● ఘనంగా..శివపార్వతుల వటవృక్ష కళ్యాణ వేడుకలు

శ్రీలక్ష్మీ నారాయణ, శివపార్వతుల వటవృక్ష కళ్యాణన్ని మంగళవారం హిందూ ముక్తిస్థల్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షుడు బూర రాంచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భక్తుల, దాతల సహకారంతో వటవృక్ష కల్యాణాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గజ్జల రాజ్ కుమార్ శాస్త్రి, కుడం ప్రవీణ్ రాచర్ల రాజులు మహా రుద్ర హోమం నిర్వహించారు. ఈతకార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, స్థానిక నాయకులు సముద్రాల పరమేశ్వర్, నర్సింగరావు, బాబురావు, సుధాకర్, ఆదినారాయణ, మురళి, గోరంటాల రాజు, భాస్కర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆటో డ్రైవర్లు లాగ్ బుక్కులు విధిగా నిర్వహించాలి

● బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

స్వచ్ఛ ఆటో డ్రైవర్లు విధిగా లాగ్ బుక్కులు నిర్వహించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శానిటేషన్ తనిఖీలలో భాగంగా కమిషనర్ బల్దియా పరిధిలోని 26 వ డివిజన్ చార్‌బౌళి ప్రాంతంలో మంగళవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించి నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకుని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, శానిటరి సూపర్‌వైజర్ భాస్కర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాక్స్ లిమిటెడ్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి వ్యవసాయ ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్‌డీఎఫ్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు ప్రారంభించారు. అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్, భారతీయ కిసాన్ సంగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుమారస్వామి, వరాహముఖి, తెలంగాణ ఎఫ్‌పీసీ ఫెడరేషన్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, ఆర్‌డీఎఫ్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, ఏఈవో స్రవంతి, సంఘం చైర్మన్, డైరెక్టర్లు, సంస్థ మెంబర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత సేవా ధృక్పథం అలవర్చుకోవాలి.

నవతెలంగాణ-పర్వతగిరి

యువత సేవా ధృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు జీడబ్ల్యూఎంసీ మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రం లో మంగళవారం సామాజిక కార్యకర్త గారే జయరాజ్ ఆధ్వర్యంలో యువతకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండాలని, మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు చదువు విషయంలో సహాయం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఈసందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో విద్యార్థుల కొరకు నిర్వహించబోయే పలు కార్యక్రమాల గురించి చర్చించి సలహాలు, సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో దష్టేట యలాద్రి, జంగిలి యాకయ్య, జెరిపోతుల వంశీకృష్ణ, సురేందర్, తేజ, ఠాగూర్, ప్రదీప్, కలాం, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పెద్ద చెరువు రిజర్వాయర్ వద్ద ఉన్న పర్వతాల శివాలయం వద్ద నేడు(బుధవారం) జరగబోయే శివరాత్రి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే వీలుండడంతో మంగళవారం మామునూరు ఏసీపీ తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. ఎ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీకి ఈసందర్భంగా పలు సూచనలు చేశారు.

ఘనంగా.. స్వయం పరిపాలన దినోత్సవం..

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎన్టీఆర్‌నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం వనజలత మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న భోధన నైపుణ్యాన్ని బయటకు తీయడంతో పాటు వారిలోని భయాన్ని పోగొట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భద్రు నాయక్, ప్రవీన, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

మోడీ అమీషాలు పేదల ఉద్యమాలను అణిచివేయడం అసాధ్యం..

● సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

నవతెలంగాణ-వరంగల్



మోడీ అమీషాలు పేదల ఉద్యమాలను అణిచివేయడం అసాధ్యమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత ఆవిర్భావ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా స్థానిక ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ నుండి పోచమ్మ మైదాన్, అబ్బాస్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. సభ సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ హాజరై మాట్లాడారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు. ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమన్నారు. అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ పంథాలు మార్చుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు చేయాలని సూచించారు. దేశంలో కమ్యూనిస్టులతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి.విజయ సారధి, కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు టి.వెంకట్‌రాములు, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్. బాసుమియా, పనస ప్రసాద్, నాయకులు బుస రవీందర్, గుండె బద్రి ఎలేందర్, కేతరాజు ఉప్పలయ్య, దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలి



● టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్

నవతెలంగాణ-వరంగల్

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎన్‌జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ అన్నారు.తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం, ఎన్నికలను మంగళవారం టీఎన్‌జీవోస్ భవన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి టీఎన్‌జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్‌కిషన్ హాజరై మాట్లాడుతూ టీఎన్‌జీవోస్ యూనియన్ కింద అనేక డిపార్టుమెంట్ వివరాలు ఫోరమ్స్ పనిచేస్తాయని, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘ బలోపేతానికి కృషి చేయాలని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టీఎన్‌జీవోస్ అని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. గౌస్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన నూతన మెనూను స్వాగతిస్తున్నామని అందులో ఉండే ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలని, మెనూకు సరిపోయే ఉద్యోగులను పెంచాలని, మెనూకు సరిపోయే ఆహార పదార్థాలను టెండర్ ద్వారా సప్లై చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు గద్దెల రాజు, దుర్గారావు, వెలిశాల రాజు, రవికుమార్, సత్యనారాయణ, నాగరాజు, వీరన్న, జోసె జోసెఫ్, రేఖారాణి, ఇందిరా, కృష్ణవేణి, హరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఎన్నికలకు అధికారిగా గాజు వేణుగోపాల్ వ్యవహరించి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారని తెలిపారు. అధ్యక్షులుగా కె.రవికుమార్, కార్యదర్శిగా ఎం. జోసఫ్, కోశాధికారిగా ఎస్.రవీందర్, ఉపాధ్యక్షులుగా ముజాహిద్, ఎస్.ఇందిరా, సతీష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎన్.రాజేంద్రప్రసాద్, మల్లమ్మ, ఎస్‌కే.అలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రేఖారాణి, ప్రచార కార్యదర్శిగా నరేంద్రనాథ్, కార్యవర్గ సభ్యులుగా, బి.హరిత, కె.స్నేహత, సీహెచ్.విజయలక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి



రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళ వారం ఎనుమాముల మార్కెట్ రైతుల సమస్య గిట్టుబాటు ధర కోసం మార్కెట్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, దీంతో ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే మద్దతు ధరలు కల్పించాలని, లేనిఎడల రైతుల చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు. ఆయన వెంట పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, వరంగల్ జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి

క్రీడల్లో గెలుపోటములు సహజమని చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, గోపనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున లు అన్నారు. మండలంలోని అనంతారం గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు వారు హాజరై క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకుని ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈపోటీలు వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయిలో చాలా ఘనంగా నిర్వహించారు. తొలుత గోపనపల్లి, కొంకపాక మధ్య పోటీ నిర్వహించగా గోపనపల్లి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. గెలిచిన జట్టుకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ..

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సామాజికవేత్త తెలంగాణ విద్యావంతుల ఐక్యవేదిక అధ్యక్షుడు భట్టు సాంబయ్య పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 34 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామాగ్రిని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఆర్‌ఐ కార్తీక్‌ల చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా తహసీల్దార్ భట్టు సాంబయ్య మాట్లాడుతూ పదవ తరగతి పునాది వంటిది మంచి ఫలితాలు సాధించి పునాదిని గట్టిగా నిర్మించుకోవాలన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి గోపనపల్లి వాస్తవ్యులు కీ.శే కారింగుల మల్లేష్-భాగ్యమ్మల జ్ఞాపకార్థం వారి భార్య స్వప్న కొడుకులు కోడళ్లు రమేష్-సుమలత, రాజు-సుప్రియలు ఆలయ పునర్నిర్మాణానికి మంగళవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన కీ.శేలు నాంపల్లి మల్లయ్య-మాధవిల జ్ఞాపకార్థం ఆయన భార్య అనసూర్య కొడుకు కోడలు రవి- మల్లికాంబ దంపతులు రూ.10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

నూతన వధూవరులకు నాయకుల ఆశీర్వాదాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మండల కేంద్రానికి చెందిన కాసర్ల వెంకటయ్య(కీ.శే)-మంగమ్మల పుత్రిక శైలజ-దినేష్‌ల వివాహానికి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బోడ డిన్నాలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా నిర్మూలనకు కృషి చేశాం

● ఎక్సైజ్ సీఐ ఆర్.ప్రవీణ్

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పలు ప్రాంతాలలో గుడుంబా నిర్మూలనకు పూర్తిస్థాయిలో కృషి చేశామని ఎక్సైజ్ జనగాం ఏపీఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌ఛార్జ్ సీఐ రాజేశుని ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలహాసన్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు ఆధ్వర్యంలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించిన దాడులలో 96 కేసులు నమోదు చేసి 117 మంది వ్యక్తులను అరెస్టు చేసి 584 లీటర్ల నాటుసారాయి,3477 కేజీల నల్ల బెల్లం, 261 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని 5130 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 32 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. 217 మంది వ్యక్తులను తహసిల్దార్‌ల ముందు బైండోవర్ చేయడం జరిగిందని, 16 మంది వ్యక్తులపై కేసులు నమోదు 6 గురు వ్యక్తులను రిమాండ్ చేసి రూ.2 లక్షల 30 వేల జరిమానా కట్టించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎస్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-గార్ల:

విద్యార్థులు శ్రమ, పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, ప్రథమ సంవత్సరం విద్యార్థులు మంగళవారం ఘనంగా వీడ్కోలు సభను, స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రాజకుమారి మాట్లాడుతూ ఈకళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానాలలో స్థిర పడ్డారని చెప్పారు. ఈసందర్భంగా క్రికెట్, కబడ్డీ, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అతిథులు, అధ్యాపకులతో కలిసి అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, అధ్యాపకులను అలరించాయి. ఈకార్యక్రమంలో అధ్యాపకులు చాంప్లా, బి.జోగ్యా నాయక్, వేముల రవీందర్, ఎ.ప్రసాద్‌రావు, సత్యనారాయణ, జి.సోమన్న, టి.నాగేశ్వర్‌రావు, డాక్టర్ యూ.శ్రీనివాస్, జి.రాంబాబు, జి.సుజాత, స్రవంతి, సంధ్య, విమల, తాజోద్దీన్, రాజశేఖర్, ముత్తయ్య సత్యనారాయణ, ఎల్‌ఎఫ్ హెచ్ఎం మాలోతు శివ, గ్రామ పెద్దలు, అప్పయ్య, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తునికాకు సేకరణపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

● ఫారెస్ట్ అధికారికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి, గిరిజన, ఇతర పేదలకు యాసింగి పంట వలె ప్రతి కుటుంబానికి పది నుంచి 25 వేల వరకు ఆదాయం వచ్చే తునికాకు సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వేడాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారికి ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యం, అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎఐయూకేఎస్), జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య, (ఎఐపీకేఎస్) రైతు సంఘం జిల్లా నాయకులు కంగాల పాపయ్య, ముద్రబోయిన కొమ్మాలు లతోపాటు మాజీ సర్పంచ్ జక్క లక్ష్మయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు. స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి ఈటెండర్ ప్రక్రియ కొనసాగుతుందని పై డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నరసయ్యకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని బాలాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ గ్రామ కమిటీ సభ్యుడు మోదుగుల నరసయ్య(58) పాముకాటుతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన భౌతిక కాయం పై అరుణ పతాకాన్ని కప్పి విప్లవ నివాళులు అర్పించారు. తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య నందగిరి వెంకటేశ్వర్లు, సింగన బోయిన రాము మాట్లాడారు. ఈకార్యక్రమంలో గుడిపోయిన రమేష్, సింగర్ బోయిన సునీత, ఎర్రమళ్ళ వెంకన్న, కొత్త రామదాసు, సహదేవ్, వీరభద్రం, సుగుణ, నాగేశ్వర్‌రావు, సురేష్, రాజు, జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్

ఉపాధ్యాయురాలు స్వాధ్వీమణి దంపతులకు సన్మానం..

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని గంధంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న నెల్లుట్ల స్వాధ్వీమణి పదవీ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత 34 సంవత్సరాలుగా బయ్యారం మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించి చాలా మంది విద్యార్థుల మన్ననలు పొందిన ఉపాధ్యాయురాలు స్వాధ్వీమణి, ఆర్‌వీ ప్రసాద్ రావు దంపతులకు పాఠశాలలోని తోటి ఉపాధ్యాయులు, బంధువులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈసన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పులి సరోత్తంరెడ్డి గెలుపుకు కృషి చేయాలి

● బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్


నవతెలంగాణ-పెద్దవంగర:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ అధ్యక్షతన మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక పులి సరోత్తం రెడ్డి అని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తి సరోత్తం రెడ్డి అని, ఆయనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ కట్టోజు భాస్కర్, కౌన్సిల్ సభ్యులు సాయిని ఝాన్సీ, మాజీ ఎంపీటీసీ ఎండీ.రహీమ్, మండల ప్రధాన కార్యదర్శి ముద్దరబోయిన రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, బూత్ అధ్యక్షుడు బైన కిరణ్, కోట కుమార్, రాపోలు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని కాపాడుకుందాం: ఎవీఎస్‌పీ

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి దనసరి రాజేష్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ గూడూరు మండల పరిధిలోకి 1970 సంవత్సరం తర్వాత మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన గిరిజనేతరులు గూడూరు మండల పరిధిలో 1/70 చట్టాన్ని సవరించాలని కేసులు వేయడం దురదృష్టకరమని, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చి ఏజెన్సీ ప్రాంత చట్టాలను సవరించామని కేసులు వేయడం వల్ల ఆదివాసిలకు నష్టం జరుగుతున్నదన్నారు. అక్రమంగా వలస వచ్చి ఇండ్లు నిర్మించుకున్న గిరిజనేతరులను ప్రభుత్వమే మైదాన ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తాటి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆగబోయిన ప్రశాంత్, జిల్లా నాయకులు దారం సాంబరాజు, జిల్లా నాయకులు కంగాల సురేందర్, మండల ఉపాధ్యక్షులు ఈసం పాపయ్య, జిల్లా నాయకులు తాటి సారయ్య, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు .

తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో తుడుందెబ్బ సమావేశం మంగళవారం జరిగింది. ఈసమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ ఆగబోయిన రవి మాట్లాడుతూ తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 7,8,9.తేదీలలో గోండ్ వీరుడు ఆదివాసీల ఆశాజ్యోతి అడవిబిడ్డల విముక్తి కోసం ఆదివాసీలకు జల్‌జంగల్‌జమీన్‌ల పై సర్వాధికారం కావాలని పోరాడి అశువులు బాసిన అమరుడు కొమురం భీమ్ యుద్ధ భూమి అయిన ఆసిఫా బాద్ జిల్లా కెరమేరి మండలం, జోడెన్ ఘాట్‌లో రాష్ట్ర మహా సభలను మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈ రాష్ట్ర మహా సభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన జిల్లా క్యాడర్ తో పాటు రాష్ట్ర నాయకత్వం 500మంది హాజరవుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్ సిద్ధబోయిన సంజీవ్, జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు అలెం జంపయ్య, సిద్ధబోయిన లక్ష్మీ నారాయణ, సచిడం రమేష్, అలెం సతీష్, పెనుక సారయ్య, చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూర్‌త

తొర్రూరు ఇమేజింగ్ స్కానింగ్, అమ్మ మల్టీస్పెషాలిటీ తొర్రూరు స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే, మూడు నాలుగు చెకప్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడే లాగా చూడాలన్నారు. స్కానింగ్ సెంటర్ తనిఖీలో భాగంగా మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లలో ధరల పట్టిక తెలుగులో బోర్డు రాయించాలని, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలను ఇంటి పేరుతో యుక్తంగా రాయాలని, మొదటి కాన్పు, రెండవ కాన్పు, ఆడ, మగ వయస్సు, ఎఫ్‌ఫామ్ లో రాయాలని, ఎఫ్‌ఫామ్‌లు ప్రతినెలా 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విద్య బోధకులు కేవీ రాజు, ఎల్‌డీ కంప్యూటర్ అరుణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘన..

రూ.యాభైవేల జరిమానా

నవతెలంగాణ-గూడూరు

కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లికు చెందిన బైరబోయిన రాములు అనే వ్యక్తికి ఇన్‌ఛార్జ్ తహసిల్దార్ బి.పద్మావతి రూ.యాభై వేలు జరిమానా విధించడంతో, భైరబోయిన రాములు రూ.యాభై వేలు చెల్లించినట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై,ఎస్ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిషోర్, సాయి రామ్, జటోతు కిషోర్‌లు పాల్గొన్నారు.